SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESOLHARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 112

విజయవాడ, శనివారం 22-7-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	ఏజెంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	51-00	44-00
6 నెలలు	25-50	22-00
3 నెలలు	12-75	11-00
1 నెల	4-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

యునిచెమ్
ఔషధముల తయారీలో నమ్మకమైన పేరు
UNICHEM QUALITY RELIABILITY
యూనిచెమ్ లేబరేటరీస్ లిమిటెడ్,
బొంబాయి - ఘాజియాబాద్.

రాజస్థాన్ శాసనసభలో తీవ్ర గందరగోళం: నిరవధికంగా సభ వాయిదా

పి.ఎ.సి.అధ్యక్షపదవికి సంయుక్తదళ్ మాజీసభ్యుని నియామకం ఫలితం

ప్రతిపక్ష సభ్యులచే పోటీ సమావేశం ఏర్పాటు: సభాపతిపై అవిశ్వాస తీర్మానం ఆమోదం

జైపూర్, జూలై 21:

రాజస్థాన్ శాసనసభలోని సంయుక్తదళం నుంచి వీలిపోయి కాంగ్రెస్‌లో చేరిన శ్రీ పుఖ్‌రాజ్ కలానీని రాష్ట్ర పబ్లిక్ ఎకౌంట్సు సంఘానికి అధ్యక్షుడుగా నియమించిన ఫలితంగా శాసనసభలో తీవ్ర గందరగోళం చెలరేగడంతో సభాపతి నేడు రాష్ట్ర శాసనసభను నిరవధికంగా వాయిదా వేశారు.

శ్రీ కలానీ నియామకానికి నిరసనగా తాము పబ్లిక్కు ఎకౌంట్స్ సంఘానికి రాజీనామా చేస్తున్నామని శాసనసభలో జనసంఘపక్షం నాయకుడు శ్రీ భైరాన్‌సింగ్ సభాపతి చెప్పారు.

సభాపతిని కాంగ్రెసువారు రాజకీయాల్లోకి లాగారనీ, సభాపతి లొంగిపోయారని, శ్రీ సింగ్ ఆరోపించారు. సభాపతి ఖండనలను ఆయన పట్టించుకోలేదు.

సభను ప్రశాంతపరచటానికి చేసిన ప్రయత్నం ఫలించకపోగా, సభాపతి సభను వాయిదా వెయ్యడంతో కాంగ్రెస్ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.

ఆ తర్వాత ప్రతిపక్షాలు తమలో ఒకర్ని సభాధ్యక్షు

గందరగోళం

శ్రీ భైరాన్‌సింగ్ ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులందరూ హర్షధ్వానాలు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగించబోతూవుంటే 'సిగ్గుసిగ్గు' అని వారు కేకలు వేశారు.

ఇదిలావుండగా మరోక జనసంఘం సభ్యుడు లేచి, శ్రీ కలానీపై భారతీయ శిక్షాస్మృతిలోని 420 వ అధికరణంక్రింద కేసు సాగుతున్న వాస్తవాన్ని సభాపతిదృష్టికి తెచ్చారు.

ఇందుకు నిరసన తెలిపిన కాంగ్రెస్ సభ్యులపై ప్రతిపక్ష సభ్యులు పెద్దగా కేకలువేశారు. ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలు వినరాకుండా ఉండేందుకు కాంగ్రెస్ సభ్యులు బల్లలు గట్టిగా బాదటం సాగించారు.

ప్రశాంతంగా ఉండవలసిందని సభ్యులను పదేపదే కోరడం సాగించిన సభాపతి, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. కె. చౌధురి పబ్లిక్కు ఎకౌంట్స్ సంఘం సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు తమకు తెలిసివచ్చిందని ఒకచోట ప్రకటించారు. ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రకటనకు పెద్దగా హర్షధ్వానాలు చేశారు.

యు. ఎస్. జి. వార్తాసంస్థ యులా తెలియజేస్తున్నది: శ్రీ నాథిసింగ్ (ఎస్.ఎస్.పి)హుట్లా డుతూ, లోకసభలో కూడా స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. ఎస్సానీ పబ్లిక్కు ఎకౌంట్స్ సంఘం అధ్యక్షులుగా నియమితుడైనారనీ, రాజస్థాన్‌లో ఒక అవినీతిపరుడు ఆ పదవిలో నియమితుడైనారని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా హుట్లాడేందుకు లేచి నిలబడ్డారుగాని, ఆయన మాటలు గందరగోళంలో నిరసారేసు. నిశ్శ

(మిగతా 4 వ పేజీలో)

కె.సి.రెడ్డి, మిశ్రా ఢిల్లీ పయనం

మధ్యప్రదేశ్ రాజకీయ పరిస్థితిపై చర్చలకై

భోపాల్, జూలై 21: మధ్యప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్‌పార్టీనుంచి కొందరు సభ్యులు వీలిపోయినందువల్ల, ఆ తర్వాత నిన్న రాష్ట్ర శాసనసభను కాలనిర్ణయం లేకుండా వాయిదా వేసినందువల్ల ఏర్పడిన రాజకీయ విషమ పరిస్థితిని గురించి ఢిల్లీలో చర్చలు జరపటానికి మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నేడు విమానంలో యిక్కడనుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

శాసనసభలోని సమైక్య ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెస్ నుంచి వీలిపోయిన 36 మంది సభ్యులు తటస్థులే ఢిల్లీ బయలుదేరి వున్నారు. ప్రతిపక్ష సంఘటన 'సుఖమైనది' సంఖ్యాబలం వున్నదనీ, లంచమివ్వటం మిశ్రా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలనివారు కేంద్రాన్నికోరదలుచుకున్నారు.

కేరళ శాసనసభలో ఎర్రజండాల ప్రదర్శన

పెద్దపెట్టున గందరగోళం: పోలీసులచే ఎనిమిదిమంది ప్రదర్శకుల అరెస్టు

తిరువనంతపురం, జూలై 21:

కేరళ శాసనసభలో నేటి ఉదయం మున్నెన్నడూ లేనంతటి తీవ్ర స్థాయిలో గందరగోళం జరిగింది. 20 నిబంధనలనేవు సభా కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. సభలో ప్రేక్షకుల గ్యాలరీల నుంచి కొందరు ప్రదర్శకులు ఎర్ర జెండాలు ఊపుతూ కేకలు వేయడం, నినాదాలు చేయడం జరిగింది.

"కేంద్రం తమకు నియ్యం ఇవ్వాలి,బ్లాకు మార్కెట్‌దారులను అరెస్టు చేయండి "కేరళ ప్రభుత్వం జిందాబాద్" అని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

వెంటనే ప్రేక్షకుల గేలరీల ప్రవేశద్వారాన్ని మూసివేశారు. ఎర్రజెండాలు పట్టుకొని వున్న ఎనిమిదిమంది ప్రదర్శకులను పోలీసులు నిర్బంధించి తీసుకుని వెళ్లారు.

ఈ ప్రదర్శకులు సభలోకి "ఎలా ప్రవేశించారో, వారికి పాస్‌లు" ఎవరు ఇచ్చారో గట్టిదర్యాప్తు జరుగవలసని సభాపతి సభవారికి చెప్పి ఇచ్చారు. అతివాద కమ్యూనిస్టులు ఈ "పాస్‌లు" ఇచ్చారని, ప్రదర్శన ముందుగా సంకల్పించి చేయబడినదని కాంగ్రెసే సభ్యులు కేకలు వేశారు.

వీరి అడ్డంకుల మధ్య ముఖ్యమంత్రి, సభానాయకుడు (శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాడ్ మాట్లాడుతూ, ఈ దర్యాప్తులో సభకు తెలిపి ప్రభుత్వం పూర్తి సహకారం అందచేయగలదని, దీనికి బాధ్యులైనవారిపై చర్యలను కొనబడగలదని చెప్పి ఇచ్చారు. ఈ ప్రదర్శకులు ఏ పార్టీకి చెందివుండరని, ఒకవేళ అవిధంగానే ఋజువు అయిన పక్షంలో ప్రభుత్వం, పార్టీ కూడా వారిపై చర్యలు తీసుకోనగలదని ఆయన ప్రకటించారు.

శ్రీ చంద్రసేన (ఎస్. ఎస్.పి.) మాట్లాడుతూ దర్యాప్తు పూర్తి అయేవరకు సభ వాయిదావేయాలన్నారు. సభాపతి పార్టీ నాయకులలో సంప్రతించిన అనంతరం ఈ సూచనను తిరస్కరించారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే ప్రస్తావించిన ప్రేక్షకుల గ్యాలరీలలో ఒ వైపునుంచి నినాదాలు వినిపించినవి.

వెంటనే శ్రీ కె. ఎం. జార్జి (కేరళకాంగ్రెస్) లేచినిలబడి అతివాద కమ్యూనిస్టులే ఈ పని చేస్తున్నారన్నారు. మొత్తం విషయం

(మిగతా 4 వ పేజీలో)

గ్రామాలన్నింటా సహకార సంస్థల సౌకర్యాలు

నాల్గవ ప్రణాళిక లక్ష్యమని మంత్రి విజయభాస్కరరెడ్డి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, జూలై 21:

నాలుగవ ప్రణాళికా కాలంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలలో కనీసం 60 శాతం మందికానైనా సహకార సంస్థల సహాయం అందుబాటులోకి తేవాలని, సభ్యత్వపు సంఖ్యను 45 లక్షలదాకా పెంచాలని అనుకున్నట్లు, నూటికి నూరుపాళ్ళు గ్రామాలకు సహకారోద్యమాన్ని విస్తరింపజేయాలని ఉద్దేశించినట్లు సహకార శాఖామంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి నిన్న సాయంకాలం శాసనసభలో వెల్లడిచేశారు.

అంతేకాక మధ్యకాలిక ఋణాలు, స్వల్పకాలిక ఋణాలు 46 కోట్ల రూపాయల మేరదాకా ఇవ్వాలనికూడా నాల్గవ ప్రణాళికలో ఆశించబడుతున్నట్లు మంత్రి తమ శాఖ వర్తులను శాసనసభలో ప్రవేశపెడుతూ ప్రకటించారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి 1967—68 సహకారశాఖవర్తులకుగాను 2,03,37,000 రూపాయల మేరకు మంజూరు కోరుతూ ఇంకాఇట్లా అన్నారు: గోదావరిజిల్లాలో జిల్లా స్థాయి 'ప్యాకేజీ' పథకాలు అమలుజరుగుతున్నాయని చెప్పారు. ఈ పథకంక్రింద రైతులకు అవసరమున సహాయం చేయడంలో ఏలూరు, రాజమండ్రి, క్రిష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు కీలకమైన పాత్రవహిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ ప్రాంతంలో "వంట ఋణం" పథకం అమలుజరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఈ విషయాలు చెప్పారు.

1966—67 సం. లో 'కో ఆపరేటివ్ సెంట్రల్ స్కీము'కు గాను 200 లక్షల రూపాయలదాకా రిజర్వు బ్యాంకు 'పరపతి పరిమితి'ని మంజూరుచేసింది. మరి1966.67 సం. లో ఈ పథకం క్రింద సహకార సంస్థలు రైతులకు "ఉత్పత్తి—ఋణాలను అంతకుక్రితం సంవత్సరంకన్నా హెచ్చుగా ఇచ్చాయి. 1966.67 సం. లో 172.9 లక్షల రూపాయలదాకా, రైతులకు

(మిగతా 3 వ పేజీలో)



ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఈ నెల 18 వ తేదీన న్యూఢిల్లీ వైద్యుల, హకీముల సమావేశంలో కుటుంబనియంత్రణం గురించి ప్రసంగించారు.

'అభ్యంతరాలు ఖాతరు చేయకుండా నాగార్జునసాగరం నిర్వహించాలి'

ప్రధానికి వివిధరాష్ట్రాల ఎం. పి. ల విజ్ఞప్తి: లేకపోతే స్వయం సమృద్ధిని సాధించలేమని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 21:

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల అభ్యంతరాలు కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిని నిలిపివేయరాదని వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు 35 మందికిపైగా నేడు ప్రధానమంత్రిని కోరారు.

ఈ ప్రాజెక్టు ఒక రాష్ట్రంలో ఉన్నా, దీనికి జాతీయ ప్రాధాన్యం గలదని ప్రధానికి వ్రాసిన లేఖలో వీరు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, గుజరాత్, ఒరిస్సా, మణిపూర్ మరియు అసోం రాష్ట్రాల ప్రతినిధులు యీ లేఖపై సంతకాలు చేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆలస్యం చేస్తే, 1970—71 నాటికి బియ్యం విషయంలో దేశం స్వయం సమృద్ధి కావాలన్న లక్ష్యాన్ని సాధించలేమని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో కేటాయించిన దానిని మించి కేంద్రం యీ ప్రాజెక్టుకు నిధులను ఇవ్వలేదని యీటివల ఉపప్రధానమంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావించి, సత్వర ఫలితాలను సాధించడానికి బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం సరిపోదన్నారు.

1960 లో జరిగిన ఒప్పందాన్ని మించి యీ ప్రాజెక్టు పనిచేయడానికి అభ్యంతరం చెప్పుతూ, తమ రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశుకు లీగల్ నోటీస్ యిచ్చాలనని నేడు వారంనాటి మహారాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ప్రకటించారు.

కృష్ణానదిపై ఎగువ రాష్ట్రాలలోని ప్రాజెక్టులవల్ల ప్రస్తుతం నదిలోని స్రవాహం తగ్గి లేదన్న కారణంపై నాగార్జునసాగర్ వద్ద రేడియల్‌గేట్లు నిర్మాణం చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పింది.

ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం చెప్పుతున్నప్పటికీ, కొయినా రిజర్వాయర్ ఎత్తును మహారాష్ట్ర ప్రభుత్వం పెంచిన విషయాన్ని వీరు ప్రధాన మంత్రి దృష్టికి తెస్తూ, డాం ఎత్తును పెంచితే, ఎక్కువ నీటిని వాడుకోవాలన్న అర్థం కాదని మహారాష్ట్ర అప్పుడు చెప్పి దన్నారు. నది ఎగువ ప్రాంతంలోని ప్రాజెక్టులకు సంబంధించి ఆవిధంగా అర్థం చెప్పినప్పుడు, నాగార్జున సాగర్‌వంటి చిట్టచివరి రిజర్వాయర్ విషయంలో యిది ఎంతో యదార్థం అని వీరు స్పష్టం చేశారు.

ఈ లేఖపై శ్రీ ఎస్. జి. శరంగా (స్వతంత్ర), శ్రీ గణేష్‌ఘోష్ (అతివాద కమ్యూ), శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాంగ్రెస్), శ్రీ పాస్‌కాల్ హోకిప్ సుబ్బా వారు సంతకాలు చేశారు.

రైల్వే వారి కరువుభత్యం

న్యూఢిల్లీ, జూలై 21: గజెటెడ్ రైల్వే సంఘం నిర్ణయాలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కేంద్రప్రభుత్వోద్యోగులలోపాటు రైల్వే ఉద్యోగులకు కూడా వర్తింపజేయబడుతుందని రైల్వేలమంత్రి శ్రీ పూనాచా నేడు లోకసభలో ప్రకటించారు.

కొత్త భూమిశిస్తు విధానంపై శాసన సభ్యుల నిశిత విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 21: రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రతిపాదించిన కొత్త భూమిశిస్తువిధానాన్ని శాసన సభలో ప్రతిపక్ష, కాంగ్రెసు పార్టీల సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ జె. మల్లారెడ్డి (సి. డి. పి) పారే కాలువలు, వాగుల క్రింద సాగుయోగ్య భూమిపై ప్రభుత్వం పన్ను విధించరాదని అన్నారు.

1962రు పూర్వం యీ విధమైన పన్ను రుపు నొకటి ప్రభుత్వం జారీ చేసిందని, ఆయన చెప్పారు. రెవిన్యూ మంత్రి ప్రతిపాదించిన భూమి శిస్తు విధానం తోపభాలాట్టంగా ఉందని ఆయన అన్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి (కాం) ప్రభుత్వం యిప్పుడు తనకు వస్తున్న ఆదాయ మంతా కలుపుకుని, కూడా ప్రజల ఆదాయాలు 40 శాతం పెరుగు కూడా రీచ్చరేక పోయిందనీ,

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూలై 21 విజయవాడ బరాజు వద్ద కృష్ణానది నీటిమట్టం నేడు సాయంకాలం గంటలకు 12 అడుగులు ఉన్నది.

భారత్‌కు బ్రిటన్ చేరు 25 కోట్లు ఋణం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, జూలై 21:

భారతప్రభుత్వానికి 1 కోటి 20 లక్షల పౌండ్ల (సుమారు 25.2 కోట్ల రూపాయలు) ఋణంయిచ్చే ఒప్పందంపై నేడు భారత్ తరపున కేంద్ర ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథన్, బ్రిటిష్ ప్రభుత్వం తరపున హైకమిషనర్ జాన్‌ఫ్రీమన్ సంతకాలు చేశారు.

భారతదేశం ఈ ఋణాన్ని 25 సంవత్సరాలలో చెల్లించవలసి ఉంటుంది. వడ్డీ ఉండదు. ఏడు సంవత్సరాల అనంతరము చెల్లింపు ప్రారంభమవుతుంది. ఋణ మొత్తంలో అధికభాగం1958నుండి 1962 వరకు రీసుకున్న ఋణాల చెల్లింపుకు వినియోగిస్తారు. మిగిలిన మొత్తాన్ని బ్రిటన్‌నుండి సరుకుల కొనుగోలుకు వినియోగిస్తారు.

ఈ సంవత్సరం భారతదేశానికి బ్రిటన్ ఇచ్చిన ఋణాలలో ఇది రెండవది. 70లక్షల పౌండ్ల మొదటి ఋణం ఒప్పందంపై జూన్ 19న సంతకాలు జరిగాయి.

1967—68 సంవత్సరానికి భారత దేశానికి 1 కోటి 90 లక్షల పౌండ్ల ఋణం ఇవ్వగలమని భారత్ సహాయదేశాల సమావేశంలో బ్రిటన్ చేసిన వాగ్దానం దీనితో పూర్తి అయింది.

సంతకాల ఉత్సవంలో బ్రిటిష్ హైకమీషనర్ ఫ్రీమన్ ప్రసంగిస్తూ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్న ఈ శుభ సమయంలో ఈ ఒప్పందం పైన సంతకాలు జరుగుతున్నవని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం తరువాత ఆహారోత్పత్తిలో భారతదేశం తేరుకొనగలదని తాము ఆశిస్తున్నట్లు తమ ప్రసంగంలో ఆయన అన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న కొత్త ఆహార విధానంవలన ఆహార క్లిష్టతనుండి తేరుకొనటమేగాక ఆహారధాన్యాలలో స్వయంసమృద్ధి సాధించడానికి భారత్‌కు వీలుకలుగుతోంది.

భవిష్యత్తు ఎంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు వర్షాలు ఎంత బాగా కురిసినప్పటికీగాక కొద్ది నెలలు అత్యంత క్లిష్టముగా ఉండగలవు. సూర్యుణ కాలువ ఏర్పాటు అన్ని చేశాలకు ఇబ్బంది కలుగుతున్నదని ఆయన తమ ప్రసంగంలో అన్నారు.

బ్రిటన్ ఇచ్చిన ఈ ఋణంవలన భారతదేశం తమ కష్టకాలంలో లాభంపొందగలదని తమ సమాధానంలో శ్రీ జగన్నాథన్ అన్నారు.

రాష్ట్రోద్యోగుల వేతన సంఘ నివేదిక పూర్తి

24. లేదా 25న ప్రభుత్వానికి సమర్పించవచ్చునని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 21: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలపై ఏకసభ్య వేతన సంఘంయొక్క నివ్వెయ్య నేజీల సుదీర్ఘ నివేదిక ఈ నెల 24, లేదా 25న తేదినాడు రాష్ట్రప్రభుత్వానికి సమర్పింపబడగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడుశాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఎస్.డి. కృష్ణారావు సమర్పించు ఈ నివ్వెయ్య పుటల బృహత్ నివేదికపైన శాసన సభ రానున్న సెప్టెంబరు సమావేశంలో చర్చించవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. కాని తాము ఈ నివేదికయొక్క 'కాపీ'ని శాసన సభలోగాని లైబ్రరీలోగాని, ఉంచుతామని, సభ్యులు దానిని చదువవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నివేదికను పూర్తిచేయడం జరిగిందని, దీనిని అరుగురు నెట్టిపిన్నులు, టైపు చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నోత్తరాల సమయానంతరం ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి.వి.కె. రావు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు. తాము మరికొంతమంది టైపిస్టులను వాడుకొని ఈ నివేదికను త్వరితంగా పూర్తి చేయమని చెప్పారని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ప్రభుత్వానికి ఇది అందిన ఒక రోజు లోపల శాసనసభలో పెట్టాలని, అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి కోరారు.

దాని ప్రభుత్వానికి ఈ నివేదిక చదివేటందుకు కొంత సమయం అవసరమని, సభ్యులకు ఈ నివేదిక కాపీలు సెప్టెంబరు సమావేశంలో అందజేయగలమని ముఖ్యమంత్రి వివరించారు.

సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి ప్రభుత్వం ఒక నివేదిక కాపీని ఒకరు సభకుగాని లైబ్రరీకిగాని అందజేయాలని సూచించారు. అయితే ప్రభుత్వానికి నివేదిక అందిన వారం రోజులలో ఈ పనిచేయడం బాగుంటుందని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి "ప్రయత్నం చేస్తామని" అన్నారు.

ఆంధ్ర హైకోర్టుకు అదనపు జడ్జీలు

కేంద్రం పరిశీలనలోవున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 21: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తుల నియామకం ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

అంతకుముందు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు న్యాయశాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి సమాధానం చెబుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక సంవత్సరంనుండి 202 దరిఖాస్తుకు చెందిన అప్పీళ్ళు విచారణలో వున్నవని తెలిపారు.

ఇంత జాప్యం ఎందుకు జరుగుతున్నదని సభ్యులు ప్రశ్నించగా, రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తుల చర్యలను చర్చించరాదని మంత్రి తెలిపారు.

మంత్రి సమాధానాన్ని సభాపతి శ్రీ సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శిస్తూ, తాము రాజ్యాంగాన్ని పరిశీలించిన మీమ్మటే ప్రశ్నకు అనుమతి యిచ్చామనీ, ప్రశ్నలకు సమాధానాలను మంత్రికి అందజేసేటప్పుడు ప్రశ్నలను అనుమతించవచ్చునో లేదో నిర్ణయించే అధికారం ఆయా శాఖలకు లేదనీ సభాపతి అన్నారు.

కాపరికార్యా పథకానికి 1.52 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని శ్రీయుతులు జి. సుబ్బనాయుడు, డి. నరసింహం అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ సిద్ధారెడ్డి తెలియజేశారు. ఈ కాలువ పథకానికి ప్రణాళికాసంఘంలమోదం లభించడమన దీనిని ఎప్పుడు ప్రారంభించగలమో చెప్పలేమని అన్నారు.

తాడువాయి సంపింగ్ పథకం విషయం ప్రభుత్వం పునఃపరిశీలించగలదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.

—— :o:— —

బందరు, జూలై 21: ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4 గం.లకు విజయవాడలో ఇరిగేషన్ డివిజన్‌మెంటు బోర్డు సమావేశం జరుగుతుంది. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయంకర్ పి జాన్సన్ పాల్గొంటారు.

పేదలు శ్రీమంతులనే భేదమంతరించనిచో
మహిలోపల అభ్యుదయం మాటలతో వెలయునా?
..... ఈ ప్రశ్నకు సరియైన సమాధానం
కొనుముదో నారి
చిత్రం చూచి తెలుసుకోండి!
కాలచక్రం

వాయిదా చెల్లింపు పద్ధతిలో ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 30/- వంతునచెల్లించి "మేనల్" పోర్టబుల్ 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి దీనికి మరి నట్టి స్టాటికుపెట్టెకూడా పుంటగలదు.

Jagson Agencies DAP.88
P. B. 1212, Delhi—6,

సిటీ సివిల్ కోర్టు. మద్రాసు
O. S. No. 267/66

వాది : జి. ఎస్. లాల్ రిచార్డ్.
ప్రతివాది : పూల్‌చంద్ హరీలాల్.

భాతాం లావాదేవీ క్రింద రావలసిన రు. 2937—62 రాబట్టుకొనుటకుదాఖలు చేయబడిన పై దావా, 1వ అసిస్టెంటు సిటి సివిల్‌జడ్జి వద్ద 2—8—67 తేదీన విచారణకై వాయిదా వేయబడి యున్నది.

ఎం. జి. నటరాజన్.
వాదిలరపు అడ్వకేటు

కావలయును

శ్రీ వెంకటేశ్వర సంస్కృతోన్నత పాఠశాల శ్రీ వ్యాసాశ్రమం (వయా) పీర్చేడు, చిత్తూరు జిల్లా. పై పాఠశాలలో సంస్కృత పండిట్‌గా పనిచేయుటకు, సాహిత్య శిరోమణి విద్యార్హతలు గలిగిన తెలుగు మాతృభాషగల, అవివాహితులయిండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ వోరియంటల్ స్కూల్సు, విజయవాడ గారికి పంపవలయును. దరఖాస్తులు చేరుటకు ఆఖరుతేదీ 30—7—67 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వస్వీకృతము, జీతభత్యము లివ్వబడును. ఒక కాపీ చిత్తూరు యెంప్లాయిమెంటు ఎక్చేంజి అధికారుకు పంపవలయును. కరస్పాండెంటు.

1 అసిస్టెంట్ జడ్జి
మద్రాసు సిటీ సివిల్ కోర్టు
O. S. No. 291/1966

వాది : జక్కా నాగయ్యనాయుడు
ప్రతివాది : టి. నరసింహారెడ్డి

పై వ్యాజ్యములో ప్రతివాది హాజరు నిమిత్తము 17—8—1967 తేదికి కోర్టువారు వాయిదా వేసియున్నారు. కనుక సదరు తేదినాడు ప్రతివాది స్వయముగానగాని వకీలుమూలకముగానగాని హాజరయి తన ఆక్షేపన వుండిన ఎడల తెలుపుకోవలసినది. లేనిఎడల ప్రతివాదిని ఎక్సుపార్టీగాచేసి వ్యాజ్యము నడుపబడును.

(సం.) ఎస్. కృష్ణస్వామి,
వాది తరపు అడ్వకేటు.

భారత ప్రభుత్వము
ఆహార వ్యవసాయ శాఖ
(ఆహార విభాగము)
టెండరు నోటీసు

ప్రభుత్వమువారికే నిర్మాణంచబడు తేదీ నుండి ఆరునెలల కాలము విశాఖపట్నము నందు గోనెమట్టలు సరియు లేక ఇసుక బేలు లేకు కమ్ములు కిరీదుకుకొని, తీసికొని పోవుటకై కంట్రాక్టర్లను నియమించుటకు తేదీ 8—8—67 సా. 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు ది రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) సదరన్ రీజియన్, "శాస్త్రిభవన్", నెం. 35 హడోస్ రోడ్, మద్రాసు—6, వారికి దాఖలు చేయ కోరబడుచున్నవి. టెండరు ఫారము చెట్టు ఒకటికి కిరీదు రు. 4—(రూపాయలు నెట్టు ఒకటికి కిరీదు రు. 4—(రూపాయలు నాలుగు మాత్రమే). ఈ టెండరు ఫారములు పై అడ్రసునందు సరియు విశాఖపట్నం జాయింట్ డైరెక్టర్ (ఫుడ్), వారి ఆఫీసు నందు లభించును. టెండర్లు రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), సదరన్ రీజియన్ "శాస్త్రి భవన్" నెం. 35, హడోస్ రోడ్, మద్రాస్—6 నందు 9—8—67 తేదీ ఉ. 11 గంటలకు తెరువబడును. ఇతర వివరములకు 22.7.67 తేదీగల ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడవలెను.

మద్రాస్ సెంట్రల్ ఎక్సైజు
కలెక్టర్ వారి కార్యాలయం
చిల్లర విక్రయశాల ప్రారంభం

1967 జూలై 24 తేదీ సోమవారం నుండి లూ క్రింద తెలిపిన వారములలో ఉ. 10—30 నుండి మ. 1 గంటవరకు సెంట్రల్ ఎక్సైజు చిల్లర అమ్మకం షాపు, 24, నంగనల్లూరు హైరోడ్, మద్రాసు—34 నందు గడియారములు, వస్త్రములు, పాన్ టెన్ కనుములు, అలంకార సుగంధ వస్తువులు వగైరా స్వాదీనపర్చుకోబడిన విదేశీ విలాస వస్తువులు, ప్రజోపయోగము కొరకై అమ్మకమునకు లభించగలవు. ఇట్టి వస్తువులు స్వాదీనపర్చుకొన్నప్పుడు మాత్రమే అమ్మకము నకు పై విధముగా లభించును.

సోమ, బుధ, శుక్రవారములు

ఈ వస్తువులు అమ్మకము యీ క్రింది షరతులకు లోబడి నడుపబడును.

(i) అమ్మబడు వస్తువులకు క్రొత్తవి మరియు స్థిరవిలువగా యీ జాబితా యిట్టి దాఖ్యతచేహింపబడు. (ii) చిల్లర అమ్మకము జరుపునప్పుడు మాత్రమే సదరు వస్తువులు తనిఖీకి అనుమతింపబడును. (iii) ఒక్కొక్క వ్యక్తి, ఒక్కొక్క యూనిట్లలో ఒక్కొక్క వస్తువునే కొన వీలగును. (iv) వస్తువులు మీద గుర్తించబడిన నిర్ణీతధరలకే వస్తువులు అమ్మబడును. (v) అమ్మకపువస్తువు ఆదనపు (vi) ఒకవేళ అమ్మబడిన సామగ్రి మరల వాపసు తీసికోబడును (vii) ప్రవేశానంతరం నియమ అతిక్రమం జరిపినట్లయితే వారు శిక్షకు లోనగుదురు. (viii) స్వాదీనపర్చుకోబడిన వస్తువు నిశ్చయముగా మీదటి వారు దారులకే పరిమితమైనది (ix) ఒకరు కొన్న వస్తువు యితరులకు మార్చరాదు. లేక అమ్మకమునకు చూపరాదు.

d vp 533/[45]/67

నక్సల్బరీ సమస్య రాజకీయమైనదే
శ్రీ వాజ్‌పాయ్ వివరణ

కలకత్తా, జూలై 20 : నక్సల్‌బరీ సమస్య పూర్తిగా రాజకీయసంబంధమైనదని, కేంద్రం లోకం లేకుండా పరిష్కరింపకూడదని లోకసభలో అనసూయ. వర్గం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపాయి నేడిక్కడ చెప్పారు.

"నక్సల్‌బరీ ఉద్యమం వ్యవసాయ సంబంధమైనది కాని, ఆర్థిక సంబంధమైనది కాని కారని మేము అభిప్రాయపడ్డాము. ప్రజాస్వామ్యాన్ని అనగద్రొక్కడానికి, న్యాయసూత్రాలను కించపరచడానికి భారత, నేపాల్, తూర్పు పాకిస్తాన్‌లో అతివాద కమ్యూనిస్టుపార్టీ ప్రభావాన్ని విస్తరించడానికి ఈ కీలక ప్రాంతంలో స్థావరం నెలకొల్పడానికి చేస్తున్న రాజకీయ ప్రయత్నమిది" అని అయన అన్నారు.

నక్సల్‌బరీలో మూడురోజులపాటు హత్యలు చోటుచేసుకున్నట్లు పత్రికలు వ్రాసాయి. ఈ సమస్యపై ఆదివారం పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గానికి శ్రీ వాజపాయి నాయకత్వంవహించారు. అయన నేడిక్కడ పత్రికావిలేఖరులు గోష్ఠిలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

బోయినది

12934699 నెంబరుగల ఇన్సూరెన్సు పట్టా పోయినది. అది దొరికిన క్రింది అడ్రసుకు పంపవలెను. యువ్వనూరి సుబ్బారెడ్డి, పులపర్రు, కైకలూరు తాలూకా, ప.గో.జిల్లా.

రు. 20 కే టాన్‌సిస్టర్

ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్, కోఆపరేటర్ పద్ధతిమీదరు. 20 లకే అందునను. నేడే ఆర్డర్లు పంపండి. Romer Agencies [AP-20] Box 1441 Delhi—6

వ్యాపారము

రు. 20/—లకు, మా చెయిన్ పద్ధతి ద్వారా ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి. నేడే మీ ఆర్డరు పంపండి.
QUALITY TRADERS (A. P)
Sonepet, Haryana

కావలెను

ఎస్.పి.జి. హైస్కూలు సంస్థానం ఆర్.ఎస్. నందు పనిచేయుటకు పూర్తి టైమ్ పనులకు ఒక 1వ గ్రేడు, 2వ గ్రేడు తెలుగు పండితులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. గవర్నమెంటువారిచే అనుమతించబడిన జీతములివ్వబడును. దరఖాస్తులు 25—7—1967 లోపుగ కరస్పాండెంటు గారికి పంపుకొనవలెను.
కరస్పాండెంటు, ఎస్.పి.జి. హైస్కూలు
సంస్థానం, ఆర్.ఎస్.

ప్రకటన

నా భర్తగారైన కొనరాజుపూరి మధుసూదన్ గారు దుర్వ్యసనములకు లోనై మనస్థిమితము లేనివారై మా తాలూకా పెదగొన్నూరులోని ఇళ్ళయందుగా పాడుచేయుచూ తిరుగుచున్నారు. గనుక నా భర్తగారిచేత ఎవరైనగా, ఎవ్విధమైన నోట్లుగాని, తనఖా, క్రయములు వగైరాలుగాని జరిపించుకునువెడల వాటి వస్తువులుగాని, నా పేరుగల కమాన్ స్టుమార్టిలనుగాని ఎవ్విధములగాను జవాబుదారీ లేదనని ఇందుమూలకముగా తెలియపర్చుట మైనది. కొనరాజు ఉదయభాస్కరమ్మ (వాలు. పెదగొన్నూరు, కైకలూరు తాలూకా) తి. 18—7—67

కావలెను

ఆంధ్ర యువక సంస్కృత కళాశాల,
రాజమండ్రి.

తాత్కాలికముగా పనిచేయుటకు 1వ రేక 2వ క్లాసు B.O.L. లేక పోలియంటల్ పైటిరీ లేక వాటికి సమానమైన అర్హతలు గలిగినవారు కావలెను. అనుభవమును కలిగినవారికి స్త్రీలకు ప్రాధాన్యము ఇవ్వబడును. ధరఖాస్తు వారంతను ఇంటర్వ్యూకు పిలిచిన వారి స్వంత ఖర్చులతో రాజమెను. గవర్నమెంటు నిర్ణయించిన జీతం, అలవెన్సులు ఇవ్వబడును. ధరఖాస్తులు ఈ దినపు సంతకదారునకు లేదా 31—7—1967 తేదీకోపల చేరవలెను.
గౌరవకార్యదర్శి రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరుకు పంపవలెను.
రామయ్యంత్రి, 17—7—67 | అప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు (కరస్పాండెంటు)

మద్రాసు ప్రభుత్వము

హోసూరునందలి, ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ తెలుగు ట్రెయినింగ్ స్కూలునందు శ్రీ అభ్యర్థినులకు ప్రవేశ విషయమై.

తగిన అర్హతలగల తెలుగు స్త్రీ అభ్యర్థినులను, "సూపరింటెండెంటు ప్రభుత్వ తెలుగు ట్రెయినింగ్ స్కూలు"నందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థినుల దరఖాస్తులు, కోయంబుత్తూరు సర్కిల్, కోయంబుత్తూరునందలి, ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్‌వారి అధికారి హోదాకు, 28—7—1967 తేదీన లేక అంతకుపు లయిగా చేరునట్లు పంపవలెను.

కావలసిన అర్హతలు మరియు వివరములకు 31—5—67 తేదీగల పార్టు II సెంట్రల్ జిల్లా గజెట్ పేరు II—సెక్షన్—3, నోటీసు 505 నందు 506 యందు నోటిఫికేషన్ చూడగోరడమైనది.

ఎం. డి. పాల్,
మద్రాస్—6 డైరెక్టర్ ఆఫ్ సెకండరీ
14-7-67 ఎడ్యుకేషన్.

మధ్యప్రదేశ్ గవర్నర్ చర్య: లోక్‌సభ చర్చ
కేంద్రంతప్పు ఏమీలేదని చవాన్ స్పష్టీకరణ: వాయిదా తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, జూలై 20 :

మధ్యప్రదేశ్ శాసన సభ బడ్జెట్‌పై ఓటుచేయనున్న తరుణంలో ఆ సభ సమావేశాన్ని గవర్నర్ వాయిదా వేయడంలో రాజ్యాంగరీత్యాగల ఔచిత్యంపై లోక్‌సభ వేడి సాయంత్రం మూడు గంటలపాటు సుదీర్ఘమైనచర్చ జరిపింది. గవర్నర్ చర్యను నిలువరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనదంటూ ప్రభుత్వాన్ని అభిశంసించడానికి ప్రతిపక్షం చేసిన ప్రయత్నాన్ని లోక్‌సభ తిరస్కరించింది.

కేంద్రము ఈ విషయములో విఫలం కాదని శ్రీ చవాన్ చర్చలో జోక్యం కలుగజేసికొంటూ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చర్యనుకూడా సమర్థించారు.

పార్టీని వదలిన వారిని పార్టీలో చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి తుచ్ఛంగా ప్రయత్నించడం తప్పుకాదని అయితే దానిని సాధ్యం చేయడానికి శాసన సభను వాయిదా వేయించడం తప్పని శ్రీ కృష్ణలాల్ అన్నారు.

ఇది మామూలు అంశం కాదని 'అసిధారన వాయిదా', అని అంటువలన సభపతి ఆ తీర్మానాన్ని చర్చకు అనుమతించారు.

శ్రీ లిమాయేను సమర్థిస్తూ ప్రవేశపెట్టడానికి అనుమతించడానికి సభ నిబంధనలను తాత్కాలికంగా రద్దు చేయడంఘట్టం కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు. అందుకే రారు వోటింగ్ జరుగాలని పట్టుపట్టలేదు. చర్చకు ప్రభుత్వం వ్యతిరేకించదని ప్రధాని చెప్పారు. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా తీర్మానం లేకున్నా చర్చను వ్యతిరేకించడం జరుగదన్నారు.

శ్రీ లిమాయే తీర్మానం ప్రతిపాదించడానికి ఎవరు వ్యతిరేకించలేదు.

తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందని శ్రీ లిమాయేను సభాపతి అడగడానికి ముందుగా శ్రీ చవాన్ మధ్యప్రదేశ్ గవర్నర్ నుంచి వచ్చిన వర్తమానాన్ని చదివారు. సభ వారి అదేశాన్ననుసరించి దానిని నేకరించడం జరిగింది.

ముఖ్యమంత్రి సలహాపై సభను వాయిదా వేసినట్టు గవర్నర్ తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇద్దరు శాసన సభ్యులను బెదరించడం జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్టుగా తెలియచేశారు. ప్రజాస్వామ్యం సవ్యంగా పని చేసేట్టుగా ఆ కోరికకు తాను అంగీకరించడం జరిగిందని గవర్నర్ పేర్కొన్నారు.

కాంగ్రెసు సభ్యులు భద్రతకు లక్ష్యపరచలేదు అని శ్రీ చవాన్ చెప్పారు.

ఆక్షేపణలను సభాపతి శ్రీ ఎస్. నంజప్ప కొట్టివేస్తూ, న్యాయశాఖ మంత్రితోను, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితోను రామ సంప్రదించామని, రాజ్యాంగ సంబంధమైన సమస్యల నన్నింటినీ పరిశీలించినట్లు అయన అన్నారు. సభను వాయిదా వేయడం మామూలు విషయంకాదన్నారు. అది అసాధారణమైన పరిస్థితులలో తీసుకున్న చర్యగా అయన పేర్కొన్నారు.

వాయిదా తీర్మానాలను ప్రతిపాదించడానికి అనుమతిని కోరే కారణానికి సంబంధించిన నిబంధనలను తాత్కాలికంగా రద్దు పరచాలని శ్రీ లిమాయే తీర్మానం ప్రతిపాదించారు.

ప్రతిపక్షాలవారు వోటింగ్ జరుగాలన్నారు. ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించడం లేదని చెప్పడానికి ప్రధాని జోక్యం కలుగ చేసుకొన్నది.

చర్య జరుగడం హర్షదాయకమైనది. అయితే చర్యవలనుకు, రాజ్యాంగ సమ్మతమైనదని మేము భావించడంలేదు అని ప్రధాని అన్నారు. ప్రభుత్వాన్ని అభిశంసించే తీర్మానాన్ని శ్రీ లిమాయే ప్రతిపాదించడానికి సభవారు అనుమతి ఇచ్చారు.

రాజ్యాంగ సమ్మతంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించే విధంగా చూడడంలో కేంద్ర విఫలమైందని శ్రీ లిమాయే అన్నారు. తన ఫిర్యాదు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిపైన కాదన్నారు. మధ్యప్రదేశ్ శాసన సభనువాయిదా వేయడం రాజ్యాంగాన్ని భంగ చేయడమేనని దానికి సూటికి నూరుపాళ్ళు బాధ్యత కేంద్రదేనన్నారు.

విద్యా పట్టభద్రుల శాసన సభ పన్నెండుమంది శాసన సభ్యులలో కాంగ్రెసు పార్టీ నుంచి నైతికంగా వైదొలగుతున్నట్టు శాసన సభలో కాంగ్రెసు సభ్యుడు ప్రకటించగా శ్రీ లిమాయే అన్నారు. తమ కాంగ్రెసు నుండి వెళ్ళినవారు ప్రతిపక్షంలో స్థానాలు కేటాయించవలసిందిగా వారు కోరారు.

సమాధానమేదని శ్రీ మిశ్రా అడిగినట్లు కొంత మందిని కాంగ్రెసులోకి తీసుకోవడానికి యత్నించారు. కాని విఫలమయినారు. మధ్యప్రదేశ్‌లోని పరిస్థితిపై ప్రభుత్వానికి ఏమీ తెలియదని ప్రధాని చెప్పారు.

అంటే ప్రధాని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో మాట్లాడారు.

కేంద్రం అలాంటిదేమీ మధ్యప్రదేశ్ శాసన సభను వాయిదా వేయడం జరిగిందని శ్రీ లిమాయే అన్నారు.

అలాంటి పరిస్థితులలో గవర్నరు ఏలా వ్యవహరించాలన్న సాంప్రదాయాలను నెలకొల్పాలి. మధ్యప్రదేశ్‌లో ఏర్పడిన పరిస్థితిలో ప్రతిపక్షాలనను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించి ఉండవలసిందని శ్రీ లిమాయే చెప్పారు.

మధ్యప్రదేశ్ శాసన సభలో వాయిదా వేసిన గవర్నరు చర్య అసంబద్ధం ఉన్నదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా అన్నారు.

న్యాయశాఖ మంత్రితో రాజీనామా చేయించవలసిందిగా వారు కోరారు.

ఆక్షేపణలను సభాపతి శ్రీ ఎస్. నంజప్ప కొట్టి త్రోసి పుచ్చారు. న్యాయశాఖ మంత్రితోను, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితోను రామ సంప్రదించామని, రాజ్యాంగ సంబంధమైన సమస్యల నన్నింటినీ పరిశీలించినట్లు అయన అన్నారు. సభను వాయిదా వేయడం మామూలు విషయంకాదన్నారు. అది అసాధారణమైన పరిస్థితులలో తీసుకున్న చర్యగా అయన పేర్కొన్నారు.

వాయిదా తీర్మానాలను ప్రతిపాదించడానికి అనుమతిని కోరే కారణానికి సంబంధించిన నిబంధనలను తాత్కాలికంగా రద్దు పరచాలని శ్రీ లిమాయే తీర్మానం ప్రతిపాదించారు.

ప్రతిపక్షాలవారు వోటింగ్ జరుగాలన్నారు. ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించడం లేదని చెప్పడానికి ప్రధాని జోక్యం కలుగ చేసుకొన్నది.

చర్య జరుగడం హర్షదాయకమైనది. అయితే చర్యవలనుకు, రాజ్యాంగ సమ్మతమైనదని మేము భావించడంలేదు అని ప్రధాని అన్నారు. ప్రభుత్వాన్ని అభిశంసించే తీర్మానాన్ని శ్రీ లిమాయే ప్రతిపాదించడానికి సభవారు అనుమతి ఇచ్చారు.

రాజ్యాంగ సమ్మతంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించే విధంగా చూడడంలో కేంద్ర విఫలమైందని శ్రీ లిమాయే అన్నారు. తన ఫిర్యాదు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిపైన కాదన్నారు. మధ్యప్రదేశ్ శాసన సభనువాయిదా వేయడం రాజ్యాంగాన్ని భంగ చేయడమేనని దానికి న

ఇంజనీరింగ్ శాఖ వైఖరి

శాసన సభలో విమర్శ

హైదరాబాదు, జూలై 19 : ఆంధ్ర రైతులు సోమరిపోతులనీ, ఇంజనీరింగ్ శాఖకు రైతులు ఎడ సానుభూతి లేకుండా ఉన్నదనీ ఈ వేళ శాసన సభలో ఇరిగేషన్ పద్దుపై జరిగిన చర్చ సందర్భంగా ఇండిపెండెంట్ సభ్యుడు చప్పిడి వెంగయ్య అనారు.

రెవిన్యూవారు తమకు మించిన శాఖ లేదనుకొంటారనీ, పి.డబ్ల్యు.డి., రెవిన్యూశాఖ లిచ్చే అంకెలకు పాంతన ఉండదనీ, కంట్రాక్టరులు 90 శాతం లాభాలు కొట్టటమే పని అన్నారు. నాల్గవేల చిన్న పనులు ఉన్నవని మంత్రి గారు అన్నప్పుడు ఎలా పూర్తిచేస్తారని అడిగారు. 1961లో కంభం చెరువుగన్నారని దర్యాప్తు జరిపించినా ఇంకా నివేదిక రాలేదనీ, శ్రీకృష్ణదేవరాయలు కట్టిన చెరువు ఇంతవరకు ఎవరూ మరమ్మత్తు చేయలేదనీ, మూడున్నర లక్షలతో ఈ చెరువు బాగు చేయించవచ్చునన్నారు. పార్కాపురం చెరువు మరమ్మత్తు చేయాలని కోరారు.

శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణ (కాంగ్రెస్) ఏలేరు రిజర్వాయరు త్వరగా కట్టించాలన్నారు.

శ్రీ ఎం. వెంకటరామిరెడ్డి నాయుడు (డి. ఎస్.) చిన్న నీటి వనరులపట్ల శ్రద్ధ వహించాలన్నారు.

శ్రీ పి.ఇ. సత్యనారాయణరాజు (కాంగ్రెసు) తుంగభద్ర దిగువ కాల్వలో నీరు సరిగా వచ్చేటట్లు చూడాలని కోరారు.

శ్రీమతి జయప్రద వినుకొండ తాలూకాలో ఎత్తిపోత చిన్ననీటి వనరులు ఏర్పరచాలని నెత్తిరు. మెట్టతాలూకాలలో సాగుకు విద్యుచ్ఛక్తిని వినియోగించాలని కోరారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) కేంద్ర ఆర్థికమంత్రి నాగార్జునసాగర్‌కు అదనపు ద్రవ్యలేదనటం వెన్నుపోటుఅన్నారు. విశాఖలో ఉక్కుకర్మాగారం ఇవ్వకపోవటం ఒక దెబ్బ అని అన్నారు. బియ్యం ఇవ్వటం ఆపు చేయాలనీ, పెద్ద ప్రజా ఉద్యమం కొనసాగించాలనీ కోరారు. పార్వాడివారి మాదిరి మెజారిటీ వర్తించారన్నారు.

ఉపసభాపతి : ఒక కులం పేరు లేకుండి.

శ్రీమతి ఈశ్వరీబాయ్ : అప్పులిచ్చేది పార్వాడీలు, కోమట్లేగదా, పేరు చెబితే తప్పేమి ?

ఉపసభాపతి : అది సబబుకాదు. ఎవరయినా అప్పు ఇవ్వవచ్చు. ఎవరయినా పుచ్చుకోవచ్చు.

శ్రీమతి ఈశ్వరిబాయ్ : నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయమై మీరు సహాయం చేయకపోతే బియ్యం ఇవ్వము అని చెప్పాలన్నారు. గోదావరి అనకట్టు కొట్టుకుపోయేదాకాచూస్తూ ఉండరా లేక పని ప్రారంభిస్తారా అని అడిగారు. ఎలా అయినా డబ్బు పుట్టించాలన్నారు.

శ్రీ జి. శివయ్య (మితవాద కమ్యూనిస్టు) : రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో చిన్ననీటి వనరులకు హెచ్చుడబ్బు కేటాయించాలన్నారు. శ్రీశైలానికి వెంకటనారాయణతమ్మి లేరు, ఉప్పులేరు, కొల్లేరుపథకాలను అమలు చేయాలని కోరారు. శ్రీ బి. నిరంజనరావు (డి.ఎస్.) కృష్ణా డెల్టా కాల్వలూడికి తీయించి బాగు చేయాలన్నారు. మురుగు పథకాలు అమలుచేయాలన్నారు.

సమావేశం లేవు ఉదయం 8.30 గంటలకు వాయిదాపడింది.

హైదరాబాదు, జూలై 18 : ఖమ్మం మెట్టు జిల్లా పాకాలు గ్రామంలో, గత సోమవారంనాడు భూమికి సంబంధించిన తగాదా కారణంగా రెండు వర్గాల సభ్యుల కొట్లాట జరిగిన ఫలితంగా ఇద్దరు వ్యక్తుల మృతి చెందినట్లు 21 మంది గాయపడినట్లు వేడిక్కడకు అందిన పోలీసు వర్తమానం తెలియచేసింది.



ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నాగార్జునసాగర్‌ను దర్శించి అక్కడి కార్యక్రమములు పూర్తిచేసికొని 16 వ తేదీన హైదరాబాదు చేరుకుంటారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి దంపతులు, కేంద్ర మంత్రులు శ్రీ డా. యం. చెన్నారెడ్డి, కె. ఎల్. రావు, రాష్ట్రమంత్రులు శ్రీ పి. వి. రంగ, శ్రీ శీలం సిద్దారెడ్డి, కలెక్టర్ శ్రీ యం. వెంకటరత్నం, చీఫ్ ఇంజనీరు వి. సూర్యనారాయణ గార్లను కూడ చిత్రంలో చూడవచ్చు.

అన్ని గ్రామాలకు సహకార సంస్థలు

(1 వ పేజీ తరువాయి)

పతి కల్పించబడి ఇవ్వబడ్డవి. 1965—66లో లోనూ ఈ రూపాయల సంఖ్య 150.99 లక్షల రూపాయలు మాత్రమే.

ప్రభుత్వంనుంచి ఇవ్వబడే తక్కావీ బులు లకుగాను 1966—67లో, 141.81 లక్షల రూపాయలు కేటాయింపబడ్డాయి. మార్చి 31, 1967 దాకా ఇందులో 101.00 లక్షల రూపాయల మేరకు పంపిణీ జరిగింది.

రాష్ట్రంలో ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు రైతులకు అధికోత్పత్తి నిమిత్తము దీర్ఘకాలికుణాలనుపంజూరు చేస్తున్నాయని మంత్రి వివరించారు.

పోయినేడాది భారత లహరసంస్థకు సహకార సంస్థలు సహ ఏజంటులుగా వ్యవహరించి ధాన్యసేకరణ చేశాయని మంత్రి చెప్పారు ఆంధ్రప్రదే ప్రభుత్వంద్వారా భారత లహర సంస్థ సహకార సంస్థలకు 2 కోట్ల రూపాయలు అందజేసింది. సహకార సంఘాలు 2.28 కోట్ల రూపాయల మేరకు ధాన్యాన్ని సేకరించిందని, భారతలహరసంస్థకు బియ్యం సప్లయిచేసింది మంత్రి పేర్కొన్నారు.

డిపార్ట్ మెంటల్ స్టోర్సుల విషయం ప్రస్తావించి మంత్రి ప్రభుత్వం రాష్ట్రంలో రెండు డిపార్ట్ మెంటల్ స్టోర్సులను కేటాయించింది అని చెప్పారు. 1966 డిసెంబరు 14వ తేదీనాడు ఒక డిపార్ట్ మెంటల్ స్టోర్సు ప్రారంభించ బడింది. స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా నుంచి యీ స్టోర్సుకుగాను నగదు రూపేణా 3 లక్షల రూపాయల సబసిడి లభ్యమైనదని మంత్రి చెప్పారు. ప్రభుత్వం దీనికిగాను 17.19 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఉన్నదని అంతకుముందు మంత్రి పేర్కొన్నారు. ఈ డిపార్ట్ మెంటల్ స్టోర్సులో వెంకు నగదున 7 లక్షల రూపాయలు అమ్మకాలు వుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు.

1967—68 సంలో రెండు డిపార్ట్ మెంటల్ స్టోర్సులను పెట్టే ప్రతిపాదన వున్నదని శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు. ఇంటలో ఒకటి సికింద్రాబాద్‌లోను, రెండోది విజయవాడలోను, స్థాపించ బడతాయి. ఈ విషయంలో కేంద్రానికి ఆర్థిక సహాయం కోసం వ్రాయడమైందని మంత్రి చెప్పారు.

పశ్చిమాసియా విధానంపై ప్రభుత్వంలో విభేదాలులేవు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధానమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 21

పశ్చిమాసియా విధానంపై కాంగ్రెసు పార్టీలోను, ప్రభుత్వంలోను విభేదాలు కలవన్న వార్తలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఖండించారు.

ఉపప్రధానిమొరార్జీదేశాయ్‌తోను, దేశీయాంగశాఖమంత్రి శ్రీజగజీవన్‌తోను, తనఇతరమంత్రి వర్గ సహచరులతోపూర్తిగానంప్రదించినమీదటే పశ్చిమాసియాపై ప్రభుత్వవిధానం రూపొందించబడిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో తెలియజేశారు.

ఈ విధానంలో శ్రీ దేశాయ్, శ్రీ జగజీవన్ ఏకీభవించలేదన్న వార్తలను ప్రధానమంత్రి ఖండిస్తూ, ఈ ఉదయమే ఈ విషయంపై వారితో తాను చర్చించానని, వారు ప్రభుత్వం వైఖరిని నిర్ద్వంద్వంగాసమర్థించారని అన్నారు.

పార్టీ నిస్పృత వేదికలో ఈ విషయం పరిశీలింపబడిందని, అఖిలభారత కాంగ్రెస్ సంఘం దీనిని ఏకగ్రీవంగా ఆమోదించినదని ఆమె చెప్పారు. ప్రభుత్వం వైఖరిని బలపరుస్తూ ఎ.ఐ.సి.సి. ఈవారే తీర్మానం ఆమోదించినట్లు లంగీకరించడం జరిగిందన్నారు.

అన్ని ప్రధాన సమస్యలపైన పార్టీలోని వివిధ వేదికలలో చర్చను తాను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నట్లు ప్రధాని చెప్పారని, అటు పంటి చర్చలు పార్టీకి మాత్రమే పరిమితమని, బయటపార్టీ సంఘటితంగా ఉంటుందని ఆమె అన్నట్లు పార్టీ ప్రతినిధి తెలిపారు.

మరువాడ సీతాదేవి దీక్ష విరమణ

హైదరాబాదు, జూలై 21 : బస్సుఛార్జీల కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జూన్ 28వ తేదీ నుంచి నిరవధిక నిరాహారదీక్ష కొనసాగిస్తున్న శ్రీమతి మరువాడ సీతాదేవి నిన్న రాజమండ్రిజైలులో తమ దీక్షను విరమించినట్లు నేడు ఇక్కడకు అధికారపూర్వకంగా అందిన సమాచారం తెలుపుతోంది. (పి. టి. ఐ)

నదీజలాల సమస్య:

కె.ఎల్.రావు కేంద్ర మంత్రిగా వుంటే న్యాయం జరుగుతుంది

ఆయన ఆంధ్రుడు కావడమే కారణమని మైసూరు పి.సి.సి. కార్యదర్శి ఆరోపణ

బెంగుళూరు, జూలై 21 : కృష్ణా గోదావరి నదీజలాల సమస్యపై మైసూరు ప్రయోజనాలకు భంగకరంగా, కేంద్ర ఇరిగేషను షన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆంధ్రుడు కాబట్టి, ఆంధ్రప్రభుత్వం తన ప్రయోజనాలకు అయినను ఈ యోజనలుకుంటున్నదని మైసూరు ప్రదేశ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు అయిన శ్రీ డి. ఎం. సిద్దయ్య నేడు ఆరోపించారు.

నేడిక్కడ జరిగిన శాసనసభ సమావేశములో శ్రీ సిద్దయ్య పై విధంగా ఆరోపణ చేసినప్పుడు అధ్యక్షులవారు కరతాళధ్వనులు చేశారు.

డాక్టర్ కె.ఎల్. రావు కేంద్ర ఇరిగేషన్ మంత్రిగా ఉన్నంతకాలం, నదీజలాల సమస్యపై మైసూరుకు న్యాయం జరుగదనీ, పట్టికు వర్తుల్శాఖ పద్దులపై చర్చ జరిగిన సందర్భంలో శ్రీ సిద్దయ్య అన్నారు.

కేంద్రప్రభుత్వం మైసూరు రాష్ట్రానికి న్యాయం కలిగించకపోతే శాసనసభ్యులం దరూ రాజీనామా చేయాలని ఆయన కోరినప్పుడు కూడా, అన్ని పక్షాలవారు మరొకసారి కరతాళధ్వనులు చేశారు.

ఆంధ్రప్రదేశ్ కృష్ణ ఇరిగేషన్ సౌకర్యాలు మైసూరు రాష్ట్రానికంటే హెచ్చుగా ఉన్నవని, అందుచేత కేంద్రప్రభుత్వానికి సోషలిజంలో విశ్వాసముంటే, ప్రస్తుతమున్న విధింగాకాక, కృష్ణానది జలాలలో 800 టి.ఎం.సి.ఘనపు అడుగులనీటిని మైసూరుకు 600 టి.ఎం.సి. మనపుటడుగుల నీటిని ఆంధ్రకు కేటాయించాలని సిద్దయ్య సూచించారు.

కృష్ణా గోదావరులనుంచి మైసూరుకు మొత్తము 1050 టి.ఎం.సి. ఘనపుటడుగుల నీరు రావాలని ఆయన వాదించారు. కేంద్రం సంప్రదింపులద్వారా మైసూరుప్రభుత్వం తన హక్కులను సాధించలేదని, ఈ సమస్యను సుప్రీంకోర్టుకు తీసుకువెళ్లాలని నదీజలాల వివాదంపై మహారాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు లీగల్ నోటీసుకూడా జారీచేసిందని ఆయన చెప్పారు.

—— :o:— —

భూమిశిస్తు విధానంపై విమర్శ

(1 వ పేజీ తరువాయి)

పన్నుల విధింపుకు ప్రజలు వ్యతిరేకులుగారనీ కాని పన్నుల వల్ల వచ్చే అదాయాన్ని అభివృద్ధి కార్యక్రమాలపై సక్రమ పంథాలో ఖర్చు పెట్టాలని వారు కోరుతున్నారు అని అన్నారు.

సీదా రైతులకు యీ శిస్తు విధింపు సంబంధించి మినహాయింపులు అవసరమని కోరారు.

శ్రీ బంగారెడ్డి (జనఘంటం) ప్రభుత్వ ఖర్చులు లేకుండా ఏర్పాటైన నీటిపారుదల సమితుల క్రింద సేద్యస్యయ్యే భూమిపై పన్ను విధించరాదని కోరారు.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కాం) మంత్రి ప్రతిపాదించిన విధానం అస్పష్టంగా ఉన్నదని శాస్త్రీయ పద్దుల ప్రకారం రూపొందించబడలేదని విమర్శించారు. 1962 నుంచి యీ శాసనాన్ని అమలుకు తేవాలడం న్యాయశాస్త్ర రీత్యా తప్పు అని ఆయన అన్నారు. రైతుల వద్ద నుంచి ముందు నోటీసు లుచ్చి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం మాత్రమే పన్నుల విధించడం జరుగుతుందని, 1960 నుండి శిస్తు కట్టమని రైతులకు నోటీసు యివ్వడం చట్ట విరుద్ధమని అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇండి) కొత్త పన్నుల విధానం భూమియొక్క ఉత్పాదన శక్తిని పరిగణలోనికి తీసుకోవటం జరుగలేదని, ప్రజల యిబ్బందులను కూడా ప్రభుత్వం గమనించడం లేదని, విమర్శించారు.

1954లో ప్రకాశంగారు పది రూపాయలు లోపు శిస్తు చెల్లించే వారికి పన్నుమినహాయింపు చేయడం జరుగుతుందని అన్నారని, అందువల్ల 1954లో వున్న శిస్తు రేట్లు ప్రకారమే మినహాయింపు జరగాలని ఆయన అన్నారు. లేదా మ్యుపడో చనిపోయిన ప్రకాశం వారిని యిప్పుడు బ్రతికించి చేసుకోమని ప్రజలను బలవంతపెట్టినట్లు మాత్రమే అవుతుందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకాశం గారిని ప్రభుత్వం నుండి సాగనంపింది మీరేకదా?

సి. వి. కె.రావు: ఆయన్ని సాగనంపింది మీ గురువుగారైన సంజీవరెడ్డిగారు ఆయన్ను మీరు సాగనంపారు.

డా. టి.వి.యస్.చలపతిరావు(కాం) 1962 నుండి అమలులోకి వచ్చేటట్లు శాసనం చేయడం ఎంత సరకు సబబో, ఇది చట్ట సమ్మత మవునో, కాదో, పరిశీలించాలి అన్నారు. ప్రకాశంగారు ప్రకటించినట్లు 1954లో ఉన్న శిస్తు రేట్లుప్రకారంగా లోపు శిస్తు చెల్లించే రైతులకు శిస్తు మినహాయింపు, సౌకర్యం కలిగించాలన్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి (అతివాద కమ్యూనిస్టు) ప్రభుత్వం సమగ్రమైన పరిశీలన చేయకుండా త్వరపడి యీ ప్రతిపాదన తీసుకొచ్చింది. అందుచేత ప్రస్తుతం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక యిబ్బందులను అధిగమించడానికి ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలన్న ఉద్దేశం తప్ప మరేమీ, యిందులో కనిపించటం లేదు. ఇప్పుడు లీసుకు రాబోయే, శాసనం ప్రకారం 10 రూపాయల లోపు శిస్తుచెల్లించే వారు రాష్ట్రములో ఎవరైనా, ఉంటారా? లేదా ? అన్నది అనుమానంగా ఉన్నది. రాబట్టి రేపలంప్రజలసమస్యపెట్టకుండా సరిచిల్లులో ఎంత మందికి యీ శిస్తుమినహాయింపు వర్తిస్తుందో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. తెలంగాణాలో ఇప్పటికే భూమిపై పన్నుల భారం విపరీతంగా ఉండగా, 35 శాతం పెంచుతామనడం అన్యాయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఇతర రాష్ట్రాలలో భూమి శిస్తు రద్దు అవుతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో రద్దు అవకపోవడంవిచారకరమన్నారు. సక్రమంగానే, కనుక భూమిశిస్తు వసూలు చేసినట్లయితే ఇప్పుడు వస్తున్న 20 కోట్ల రూపాయలు ఆదాయానికి బదులు 25 కోట్ల రూపాయలు వచ్చే ఉండేదనీ, అందువల్ల కొత్తగా విధిస్తున్న అదనపు శిస్తు అవసరం లేకుండా పోయిందని చెప్పారు.

ప్రభుత్వం భూమిశిస్తు విధించడంలేదు కొన్న సర్కులర్ లయిటు ప్రజాభిప్రాయాన్ని సమకూర్చాలనే భూమిశిస్తు రద్దు చేసి, అంతకు మించిపుట్టు భూమిపై మీద సంపాదించిన శిస్తు విధించడం సరియైన పని కాకపోవచ్చునని, సూచించారు.

పశువైద్యంలో ఎం.ఎస్.సి. డిగ్రీ

వచ్చేఏడు కోర్సు ప్రారంభం

హైదరాబాదు, జూలై 20: 1967—68 విద్యాసంవత్సరం నుంచి పశువైద్య శాస్త్రంలో ఎం. ఎస్. సి. డిగ్రీని ఇచ్చే పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును హైదరాబాదు పశువైద్య కళాశాలలోను, తిరుపతి పశువైద్య కళాశాలలోనూ ప్రవేశ పెడుతున్నారని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు శాసన సభలో సాయంకాల పద్దు ప్రవేశ పెడుతూ చెప్పారు.

ఆయన యింకా యిట్లా అన్నారు 1967—68 లో నిత్యావసర వస్తువుల అదనపు ఉత్పత్తికి సంబంధించిన లక్ష్యాలుగా 10.60 లక్షల టన్నుల అపరి ధాన్యాలు 0.50 లక్షల టన్నుల నూనె గింజలు 0.22 లక్షల బేళ్ల ప్రత్తి, 3 లక్షల టన్నుల చెరుకు ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడమైనది.'' అని మంత్రి చెప్పారు.

అయితే అదనపుఉత్పత్తులు అపరిధాన్యాల విషయంలో 1 అనుకున్న ప్రకారం ఎరువులు సప్లయి అయినప్పుడు 2 ఎక్కువ దిగుబడి యిస్తాయనుకున్న మేలిరకం వంగడాలు అదనపు కున్నమేరకు ఫలితాలు యిచ్చినప్పుడు 3 ప్రతికూల కాలమంతా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతాయని వ్యవసాయ మంత్రి వివరించారు.

ఇక 1963 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టం అనుసరించి 41 పరిశోధన కేంద్రాలు, వ్యవసాయ శాఖకు చెందిన 41 పథకాలు, మరో ఐదు సమగ్రాభివృద్ధి శాఖ నుంచి, 5 సంస్థలు 1966 జూలై 1 నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బదిలీ చేయడం అయిందని మంత్రి చెప్పారు.

వ్యవసాయశాఖ నుంచి బదిలీ అయిన "రీసెర్చ్ యూనిట్ ఇన్ ఎగ్రికల్చర్" పథకం, పశు సంవర్ధక శాఖనుంచి 14 "పరిశోధనాపథకం అదనపు ఉత్పత్తి 1967 మే నుంచి యీ విశ్వవిద్యాలయానికి బదిలీ అయింది.''

పాత 1967—68 విద్యా సంవత్సరం నుంచి పశువైద్య శాస్త్రంలో ఎం. ఎస్. సి., డిగ్రీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును హైదరాబాదు పశువైద్య కళాశాలలోను, తిరుపతి పశువైద్య కళాశాలలోను ప్రవేశ పెడుతున్నారని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రవేశపెట్టే విషయం పరిశీలనలో ఉన్నదని మంత్రి చెప్పారు.

"ఐ. సి. ఏ. ఆర్. రూపొందించినపథకం క్రింద యీ విశ్వవిద్యాలయం 100 జాతీయ 'ప్రదర్శనలను' ప్రదర్శించిన ఉత్తమ పంటలైన వరి, గోధుమలు, జొన్నలు మున్నగు వాటిపై ఆంధ్ర జిల్లాలన్నింటిలోను నిర్వహిస్తారని మంత్రి చెప్పారు.

"2 పంటలకు సంబంధించినట్లయితే 400 రూపాయలు 3 పంటలకు సంబంధించిన ప్రదర్శనకైతే 550 రూ. 4 పంటలకు సంబంధించిన కేంద్ర సహాయం పుంటుంది'' పశుసంవర్ధక శాఖ వృద్ధిశాఖ పద్దులను ప్రవేశపెడుతూ శ్రీ తిమ్మారెడ్డి పశుసంవర్ధకశాఖను మేలురకం జాతి పెంపొందించే సహకారాలు ఎక్కువ చేయబడుతున్నవని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని గజలపల్లిలో పశు గణన బ్యూరోను ప్రారంభించటం జరిగింది.'

కోళ్ల పరిశ్రమబాగా అభివృద్ధి సాధించిందని ఆనేక చోట్ల పెరటి స్థాయినుంచి పరిశ్రమ సమక స్థాయికి పెరిగిందని మంత్రి వివరించారు. ఆయన గొర్రెలు, మేకలు పందుల పెంపకంలోని అభివృద్ధిని కూడ సమీక్షించారు.

సమగ్ర పాల పథకం

1967—68 సం. నకు సమగ్ర పాల సరఫరా పథకం కార్యక్రమాలలో విజయవాడ మధ్య ప్రధాన కైలీలో యంత్రాలను ఏర్పాటు చేయడం హైదరాబాద్ డైరీ ప్రాంతాల్లో తీపల కేంద్రాలను ప్రారంభించటం సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాదు కోసం విజయవాడనుండి కొన్ని చిన్న పిల్లబండ్లను యీ ఆర్థిక సంవత్సరంలో తీసుకోడం జరుగుతుంది. పోయినేడాది ప్రారంభించిన హైదరాబాదు డైరీ రోజుకు 30 వేల లీటర్ల పాలు సరఫరా చేస్తున్నదని మంత్రి చెప్పారు. పోతే యిది వరకు రోడ్డు ట్యాంకర్లలో విజయవాడనుండి హైదరాబాదుకు జరిగే పాల సరఫరా ఇప్పుడు రైలు టాంకర్‌లో జరుగుతున్నది. రాజమండ్రి, నెల్లూరు, చిత్తూరులలో డ్రై బిల్డింగు పనులు పూర్తి అయినవాయి. యంత్రాల ఏర్పాటుకు టెండర్లు పిలువబడ్డాయి' అని మంత్రి పేర్కొన్నారు. సరంగల్ డైరీకి సంబంధించి సివిల్ పనులు పూర్తి అవుతున్నాయనీ, యీ ఏడాది చిత్తూరు, రాజమండ్రిలలోని డైరీలు ప్రారంభి చేయ అవకాశాలున్నాయని మంత్రి అన్నారు.

పార్టీసభ్యులతో ప్రధాని ఇందిర వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, జూలై 20 :

కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో కొందరు సభ్యులు నిన్న ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ముఖ్యంగా టిబెట్, పశ్చిమాసియా సమస్యల విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించినప్పుడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి వారికి తీవ్ర వాగ్యుద్ధం జరిగింది.

పశ్చిమాసియా విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ఎంతో సిద్ధాంతం అభించినదని, అది ఒక్కటే అనుసరణీయమని ప్రధాని అనట్లు తెలిసింది. ఈ విధానంపట్ల కొందరు సభ్యులు అసంతృప్తితో వున్నట్లయితే నాయకత్వంలో మార్పుకు యతించే స్వేచ్ఛ వారికి వున్నదని ఆమె చెప్పినట్లు కూడా తెలిసింది.

ప్రభుత్వ విధానాని దేశం యావత్తూ బలపరుస్తున్నదని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని, దీనిపై ప్రజామోదాని పొందడాన్కి తాను సిద్ధంగా వున్నానని కూడా ఆమె ప్రకటించారు.

ఈ దశలో కొందరు సభ్యులు అడ్డువచ్చి "తాము కూడా ప్రజల పక్షంతోనే ఎనికకయ్యామని అనారు. ఈవ్యాఖ్య ప్రధానికి ఆగ్రహం తెప్పించింది. ఆమె వెంటనే "ఎవరి విధానాలను బలపర్చుతున్నారో ప్రజలనే నిర్ణయించనీయండి! నేను పార్టీవారి తీర్పును కోరేకంటే ప్రజలతీర్పునే కోరుతాను'' అని ప్రకటించారు.

నాయకత్వాన్ని అప్రశ్యాతిపాలు చేయడానికి లాబీలో కొందరు సభ్యులు ప్రయత్నంగా చేస్తున్న ప్రచారంపట్ల ఆమె తన విచారం వెలిబుచ్చారు.

పశ్చిమాసియా సమస్యను గురించిపార్టీ స్థాయిలో పూర్తిగా చర్చించలేదని ఒకరు సూచించారు. పార్టీ సర్వసభ్య సమావేశంలో చర్చించినట్లు అప్పీనితులలో ఒకరు చెప్పారు.

పార్టీ బహుళ్యంగా వుండి, ప్రభుత్వ విధానాని బలపరచాలన అంశం గురించి సర్వసభ్య సమావేశంలో చర్చించినట్లు సీనియర్ సభ్యులు ఒకరు అనారు.

కాంగ్రెస్ లోటి ప్రజాస్వామ్య పక్షాలలో విధానాలకు సంబంధించిన విషయాలలో అభిప్రాయభేదాలు ఎల్లప్పుడూ తావువుందని కొందరు సభ్యులు వాదించారు. నెహ్రూకాలంలో కూడా సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి స్వేచ్ఛవుండే దన్నారు.

ప్రధాని ప్రకటన తప్పు

వారీ విచారం

నెల్లూర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి ఎస్. తివారీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా

ప్రధానితో కె. ఎల్. రావు చర్చ

న్యూఢిల్లీ, జూలై 20: కృష్ణా నదీజలాల సమస్యను నిన్న ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీతో నీటి పారుదలమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చర్చించినట్లు తెలుస్తున్నది. బహిర్గత, ఆంధ్రలకు వివాదం విషయంలో తాజా పరిణామం కేంద్రానికి తెలియదని అధికారులు పేర్కొన్నదాని నను సరించి తెలుస్తున్నది.

పండిట్ ఉగ్రే పాలాచార్యులవారి
జీవామృతం
దేహపుష్టికి ఆరోగ్యానికి
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
మదరాసు - 17.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్

దుర్గాపుర ప్రభుత్వ దరెడ్డి సంతెవెనమీపం
విజయవాడ 3

భారత ప్రభుత్వమునుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమునే గుర్తించిన డిప్లమోలు సరిపడు డిగ్రీలు సర్వస్థుల్లోనైనను మెట్రికు వ్యవసాయ దారులు, బాలికలు చేర్చుకొనబడుదురు. ఉద్యోగులు నిరుద్యోగులు చేరవచ్చును. పోస్టల్, పరస్పర్ టూషన్ కలదు.

1 A.M.I.E (I) లేదా టికలు, మెకానికల్, (2 L.C.E., L.M.E. & L.B.E A.P Diplomas (3) పశు లేదా యా ఎక్స్‌పీరియన్సు జర్నల్ ప్రచురణలు, సర్టిఫికేట్లు, పాలు గూడా వారి పోస్టులు (పోస్టర్సు 2—20లు.

ప్రవేశములకు లభించు తేది : 26—7—67.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

(భారతప్రభుత్వ యాజమాన్య సంస్థ) యూనిట్ హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్

రామచంద్రపురం, హైదరాబాద్ 32.

ప్రకటన నెం. 12/67 తేది 18 7—67

సెక్యూరిటీ గార్డుల కావలెను

అర్హతలు : VIII స్టాండర్డు లేక భారత సైనిక విద్యలో సమానమైన అర్హత.

అనుభవము : సైన్యంలో కనీసము 7 సంవత్సరముల సర్వీసు చేసిన మాజీ సైనిక సిబ్బంది—కలర్సులో—

గరిష్ఠ వయోపరిమితి : 40 సంవత్సరములు.

జీతం స్కేలు రు.75—1—85—ఇది—2—95/—(ప్రభుత్వ నిబంధనల ననుసరించి కరువుభత్యము, ప్రాజెక్టు అలవెన్సులు, ఉచిత యూనిఫారము.)

షరా:— అసాధారణంగా అర్హులైన అభ్యర్థుల విషయంలో నిర్ణీతవయసు, అర్హతలు, అనుభవము నిబంధనలు సడలించబడును. (ii) ప్రస్తుతము ప్రభుత్వ/పబ్లికు రంగములోని సంస్థలలోనూ, స్వతంత్ర సంస్థలలోనూ పనిచేస్తున్న వారు తమ దరఖాస్తులను తమ పై అధికారుల్ద్వారా పంపవలెను. లేక వారి నుండి నిరాక్షేపణ పత్రము తీసి పంపవలెను. షెడ్యూల్ కులములు/తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

దరఖాస్తు చేయు విధానము - 25 పైసల స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల 25 సెం.మీ. × 10 సెం.మీ. సరియాన కవరును 2—8—1967 తేదీలోగా డిప్యూటీ పర్సనల్ మేనేజరు, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, యూనిట్ : హెవీ పవర్ ఎక్విప్‌మెంటు ప్లాంటు, రామచంద్రపురం, హైదరాబాద్—32 వారికి పంపి నిర్ణీత దరఖాస్తు ఫారములు పొందుటయును.

దరఖాస్తు లందుకొనుటకు ఆఖరు తేది 1967 ఆగస్టు 8

ఆకాశవాణి

ఆదివారం, జూలై 23

హైదరాబాద్ —

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వార్తాసిద్ధి 7.15 సంగీత కిట్టచ 7.30 చదువరులకు 7.45 సుగమసంగీత 8.00 సంగీతాభ్యుదయం.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 లలితసంగీతం 2.15 రాగాలవోదం 3.00 నాటిక

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడలో 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 తెలుగుబాట 7.20 సమస్యా పూర్తం 7.45 ప్రసంగం 8.15 ఆర్. కనకాలల్లి 8.20 చిత్రసీమ 9.15 ఢిల్లీనుండి రిలే 9.45 విజయవాడలో 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

మ. 2.00 చిత్రపరిచయ 2.20 సుగమ సంగీత 2.30 బచ్చాంతేలియే.

రా. 8.00 సర్కస్ 8.30 నియూజ అహమదుల్‌ఖాన్ 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. ఆషాఢ శు. పాడ్యమి
1967 సం. జూలై 22 శనివారం
అమృత: పాడ్యమి సా. 7.38, శ్రవణ: పూర్తి, వర్జ్యం: వ. 9.42 మొదలు 11.20 వరకు

1967 సం. జూలై 23 ఆదివారం
అమృత: విదియ: సా. 7.42, శ్రవణ: ఉ. 6.4, వర్జ్యం: వ. 10.34 మొదలు 11.14 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేదువి యోవరించిన
వరవర దుష్ప్రియము తమ వివంబునకగు దా
రొరులకు నవి సేయుకునికి
నరాయణము పరమ కర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవంగనామ సం. ఆషాఢ శు. పాడ్యమి
శనివారం

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ లో ఏమిజరుగుతున్నదో, దానిని గురించిన వివరాలను ఇప్పుడు చెప్పవలసిన పని లేదు ఎన్నికల సమయంలోను అంతకు ముందు కూడా ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌సంస్థ, కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాలను గురించి అనేకరకాలైనమాటలు వినవస్తూ వచ్చాయి. ముఖ్యమంత్రి అయిన శ్రీ డి.పి. మిశ్రా తనకు ప్రతిస్పర్థులుగా ఉన్న కాంగ్రెస్ వారిని ఏమో ఏమో చేస్తూవచ్చారని గూడా వదంతులు వ్యాప్తిలోకి వచ్చి ఉన్నాయి.

అయితే ఆ ప్రత్యర్థులు, అవతలి ప్రతిపక్షాల ఒత్తిడులను, ప్రచారాన్ని తట్టుకుంటూ ఆయన ఆ రాష్ట్రంలో నాలవ జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు విజయాన్ని సాధించగలిగారు 296 సభ్యులుండే శాసనసభలో కాంగ్రెసుకు 167 స్థానాలు లభించాయి. ఆ అనంతరం ఒకే 8 మంది వచ్చి, కాంగ్రెస్‌లో చేరారు. వారితో గూడా శాసనసభా కాంగ్రెస్‌బలం 175 దాకా వెళ్ళింది. అయితే పరిస్థితి అంతటితో తల్లబడలేదు. ఆ రాష్ట్రంలో వ్యవహారం అంతా ఎత్తులు పై ఎత్తులుగా నడుస్తూ వచ్చింది. ఆఖరికి అది మొన్న 19 వ తేదీన దాదాపుగా ఒక కొలిక్కి వచ్చేసింది. కాంగ్రెస్ శాసనసభా పక్షానికి చెందిన సభ్యులు దాదాపు 36 మంది ఆ పార్టీని వదలిపెట్టవలసి ఉన్నట్లు వార్త వచ్చింది ఈ ఉదంతాన్ని గూర్చి గూడా కాంగ్రెస్‌వారి వైఖరి కాంగ్రెస్ వారిది, ప్రతిపక్షాల వైఖరి ప్రతిపక్షాలవారిది అయిపోయింది ప్రతిపక్షాలవారు, కాంగ్రెస్ వారు తమంతే లాముగా కాంగ్రెస్‌ను వదిలారు అంటారు కాంగ్రెస్‌వారు అట్లా జరగలేదు. ఇందులో బలవంతము, అపహరణము మొదలైన పద్ధతులు కొన్నిఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు ఏది ఎట్లా ఉన్నా 20వ తారీఖున రాష్ట్ర శాసనసభను గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాను సలహా అనుసరించి 'స్ట్రారొగ్య' చేశారు. శాసనసభ యే మో బడ్జెట్ లో విద్యకుపంపిణీచేసిన ఎడ్డులను చర్చిస్తున్నది. ఆ పద్దులపై ఓటింగ్ జరగవలసి కూడా ఉంది. ముఖ్యమంత్రి మిశ్రా గనుక ఈ వ్యవహారంలో తాను చెప్తున్న వాదాన్ని విశదంగా నిరూపించుట నడలచుకుంటే శాసనసభలో ఆ పద్దులపై ఓటింగు కొనసాగనిచ్చి ఉండవలసింది లేదా, కాంగ్రెసేవారు కోందరు "పార్టీ మారినట్లు" చెప్పబడుతున్నదిగనుక, విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి బలాబలాలు తేల్చుకోవలసి ఉండవలసింది. అయిన అట్లా చేయక శాసనసభను 'స్ట్రారొగ్య' చేయవలసిందిగా గవర్నరుకు సలహా ఇచ్చారు. లోక్ సభాపతి అన్నట్లు 'ఇది – మామూలు విషయం కాదు విపరీతమైన విషయం.'' అందుకే ఈ వ్యవహారం ఆ రాష్ట్రం హద్దులను దాటి గూడా ప్రాధ్యమిస్తున్నది లోక్ సభలో కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇతర రాష్ట్రాలు కొన్నింటిలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన పద్ధతి ప్రకారంఅయితే శ్రీ మిశ్రా ఇప్పుడు చేస్తున్న వాదం కూడా విపరీతంగా తోస్తుంది. ఇప్పుడు బడ్జెట్టు ఆమోదం కోసం తిరిగి శాసనసభ సమావేశం అవుతుంది అని అంటున్నా, శాసనసభను రద్దు చేసి మధ్యంతర ఎన్నికలు జరపవలసిందిగా కోరే హక్కు కూడా తనకు ఉన్నదని శ్రీ మిశ్రా అంటున్నారు కాని యు.పి. మొదలైన రాష్ట్రాలలో కాంగ్రెసేపార్టీ బలం తగ్గగానే, బలం చేకూరిన పార్టీల సంఘటనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించి ఉన్నారు.

ఇప్పుడు మధ్యప్రదేశ్ లో అందుకు భిన్నంగా ఎందుకు జరగాలో అర్థంకాకుండా ఉంది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఒక్కటే గాక, ఆ రాజ్యాంగం అమలుకు సంబంధించిన సాంప్రదాయాలు కూడా కొన్ని ఏర్పాటు అవుతూ ఉంటాయి ఇప్పుడు హర్యానాలో నేను,ఉత్తరప్రదేశ్ లో నేను కాంగ్రెస్‌పార్టీ ఒక పద్ధతిని అనుసరించింది. ఆ పద్ధతి ఏకముఖంగాను, ఉభయ ముఖంగాను పనిచేయగలట్టిది. పైగా ప్రజాస్వామ్యభావసహితమైనది, వ్యవహారసౌలభ్యంకూడా కల్గినదిఅటువంటి పద్ధతినే ఇప్పుడు మధ్యప్రదేశ్ లోగూడా అనుసరించడంలో దోషం ఏమిటో అర్థంకావటంలేదు రాజస్థాన్ వ్యవహారంలో కాంగ్రెస్‌పార్టీ కొంత అప్రతిష్టకు గురికావలసి వచ్చిన విషయాన్ని ఇప్పుడు విస్తరించరాదు. అందువల్ల శ్రీ మిశ్రా ఇప్పుడు శాసనసభ ముందు తమ బడ్జెట్టు పద్దులతో గాని, లేక విశ్వాస తీర్మానంతో గాని నిలబడవచ్చు. అప్పుడు ఇప్పుడు 'పార్టీ మారినట్లు చెప్పబడుతున్న'' వారి పరిగతి ఏమో గూడా తేలుతుంది. ఎందుచేత నంటే మధ్యప్రదేశ్ శాసనసభలో' ఇప్పుడు "పార్టీ మారినట్లు చెప్పబడుతున్న'' వారు కాక ప్రతిపక్షాలబలం 120 గా మాత్రమే ఉంది. ఇప్పుడు ఈ "పార్టీ మారినట్లు చెప్పబడుతున్న'' వారిని కలుపుకుని తమ బలం 155 దాకా ఉన్నా ఇంకా పెరుగుతున్నదని ఈ ప్రతిపక్షాల వారు అంటున్నారు. ఈ 'పార్టీ మారినట్లు చెప్పబడుతున్న' వారుగూడా ఈ శాసనసభకు నాజరు అయివచ్చుగాని ప్రతిపక్షాలు చెబుతున్న మాటల లోని నిజానిజాలు తేలవు అందుకు కూడా ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా శాసనసభ ఎదుట ఎదురుకోవలసి యోగ్యంఅయిన పద్ధతి.

ఆహార సమస్య: ముఖ్యమంత్రుల సమావేశం

ఈ సంవత్సరం వర్షాలు బాగా పడుతున్నాయి. వర్షాకాలం శుభారంభంగా ప్రారంభమైంది. అందువల్ల ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభం అయినప్పుడు పరిస్థితి కూడా శుభోదర్కంగా వుంది.

ఈ సమావేశం ఢిల్లీలో జరిగింది. లహోరు సమస్యను గురించి ముఖ్యంగాఅందులో చర్చలు జరిగాయి. ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం ప్రకారం ఈ సంవత్సరం దేశంలో 10 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయవలసి వుంది. అందువల్ల ఈ జరిగినముఖ్యమంత్రుల సమావేశంలో ఆ లక్ష్యసాధనను గురించి ఏమి ఆలోచనలు చేశారు అని తెలుసుకోవాలి కోరుకొనడంలో ఆశ్చర్యంలేదు. ముఖ్యమంత్రులు గూడా ఈ సమావేశానికి ముందు ఒకటి అనుకొనివుంటారు. వారికి ఏమి చేయాలన్నా కేంద్రం సలహా సంప్రదింపులు కావాలి గదా! ఆ కేంద్రం ఈ లక్ష్యసాధనవ్యవహారాన్ని గురించి ఏమి చెబుతారని, ఆ చెప్పేదానికి తెలుసుకోవాలని ముఖ్యమంత్రులు గూడా అనుకొని వుంటారు.

సమావేశం ప్రారంభం అయింది. ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రారంభోపన్యాసం చేశారు. అందులో అట్టే వడలేదు. దేశం ఉత్పాదనము, ఆ ఉపన్యాసంలో నిరుత్సాహం అయిపోయింది. బహుశా ముఖ్యమంత్రులు గూడా అదేవిధంగా భావించి వుంటారు. ప్రధానమంత్రికి ఎన్నో పనులు వుంటాయి.

శ్రీ ఎం ఎస్ దాబ్కే

చెరుకుదాకని వుంది. 1970—71 నాటికి ఆహారధాన్య స్వయంసమృద్ధిని సాధించాలి అనుకుంటున్నప్పుడు, అందుకు మొదటి మెట్టుగా ఇప్పుడు ఈ సదింపు ముఖ్యంగా అవసరం అవుతున్నది.

ముఖ్యమంత్రుల సభలో కేంద్ర ఆహార మంత్రి ప్రసంగం కూడా పెద్దగా ఉత్సాహాన్ని కల్గించే విధంగా లేదు. నీటివనరుల వాడకం మేరకం పెర్గుతుంది, అనువైన ఎరువులను అధికంగా వాడటం, ఇవి దాదాపు అన్నిదేశాలకు వున్న సమస్యలే అయినా, భారతదేశంలో ఇవి మరి తీవ్రమైన సమస్యలుగా వుంటూ వున్నాయి. ఎవరో ఒక శాస్త్రవేత్త బయలుదేరి తన కొత్త పరిశోధనలతో పనికిరాని రెండు పూటలా భోజనం అక్కరలేని కొత్త విషయాన్ని జెప్పి కనిపెట్టే దాకా ఇవి ఇట్లానే వుంటాయి. శ్రీ జగ్జీవనరాం ప్రసంగం పస్తాళంగా తేలిన అంశం ఒక్కటంటే ఒక్కటే వుంది. ఇప్పుడు ఈ సమావేశం జరిగింది గనుక, ఇక ఆహారోత్పత్తి విషయంలో నడిపించవలసిన ఉద్యమాన్ని గురించిన వివరాలు తేల్చడానికి అన్నిరాష్ట్రాలు తిరగబలుసున్నారు.

ఇక ముఖ్యమంత్రుల సంగతి చూస్తే వారు నిండు ఉత్సాహంతో వున్నారు. వారు కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. అందులోనే దేశం యొక్క సంతోషం గూడా ఇమిడి వుంది. వానిలో మొదటి సూచన ఇది. లహోరు పేరును ఇస్తున్న సబ్సిడీని అపివేయడం సంచిదన్నది. ఈ సబ్సిడీ క్రింద ఇప్పుడు దాదాపు 120 కోట్ల రూపాయల దాకా ఖర్చు అవుతున్నది. ఆ మొత్తం ఖర్చు అవుతున్న మొత్తాన్ని వ్యవసాయాభివృద్ధికిగాను రాష్ట్రాలకు సమానంగా ఇస్తుంది బాగుంటుంది అన్నది. ఈ సూచన విషయంలో ముఖ్యమంత్రులందరు ఏకాభిప్రాయస్కులకు రాగలిగినట్లు తోస్తున్నది.

ఈ సూచన ఎట్లా చూచినా సంచిదిగా శ్రీ జగ్జీవనరాం పనస్సు ఏ పద్ధతిలో పని చేస్తున్నదో వ్యక్తం అవుతున్నది. ఈ సందర్భంలో అపోరుసుందరాలు వ్యవహారాన్ని గురించి కూడా కొంచెం గట్టి ఆలోచన చేయవలసిన అగత్యాన్ని గుర్తించవలసి వుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్తి వంట విషయంసూచిస్తూ, ఆ వంట విషయంలో పరాసా వంటత్వరం నాటికి అంటే 1970—71 కాలమ్ము) దేశం స్వయంసమృద్ధం కావాలన్న కట్టడిని చేసుకొనడం సంచితిని చేసిన సూచన అలోచించ తగినదిగా వుంది.

ఇప్పుడు ప్రత్తి వంట క్రింద ఎక్కువగా సాగుబడి భూమిని తెచ్చే ఆలోచనలో—ఆహారపు వంటల క్రింద నుంచి తగ్గించకుండానే అనుకోండి— మనం చెరుకు క్రింద వున్న సాగుసేలను తగ్గించడానికి తెగబడవచ్చు. ఈ సంవత్సరం పంచదార ఉత్పత్తి నిరుటి కన్నా 35 శాతం తగ్గింది. అందువల్ల ప్రత్తి మీద మోజు అధికమైతే పంచదార దిగుమతులను అధికం చేసుకోవలసిన అవసరం కల్గవచ్చు.

అధికాహారోత్పత్తికి సంబంధించి పెట్టుబడులు పెట్టవలసి వచ్చినప్పుడు ఈ పెట్టుబడి అంతటికీ మూలమాత్రమైన విషయాన్ని గురించి వ్యవహరించవచ్చు. ఆ మూల విషయం డబ్బు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రుల సభలో హర్యానాముఖ్యమంత్రిఎత్తి చూపారు. సకాలంలో తగినంత మొత్తంలో ద్రవ్యాధారాలు లభ్యం కావాలి అని ఆయన అన్నారు. ఈపరిస్థితిలోనే చాలా చక్కగాచెప్పారు. ఈ విషయంలో మహారాష్ట్రప్రభుత్వం గూడా వచ్చింది. మహారాష్ట్రప్రభుత్వానికి లేదని అంటేలోపాటు అయిన గూడా విధంగా చెప్పారు. ఈ మహారాష్ట్రసంఘాలకు సంబంధించినంతవరకు ఒక విషయాన్ని గురించి ముఖ్యంగా చెప్పుకోవాలి. మహారాష్ట్రప్రభుత్వం పుట్టినరోజు, అది పాటుపడు ఉద్యమమన్నా అవును, పెట్టుబడి ఉద్యమమన్నా అవును. ఈ మహారాష్ట్ర సంఘాలు తక్కువ పడ్డిలకు పడవలిని చేకూర్చాలి అంటే, అవి వాటా డబ్బు మీద తగిన దివిడెండ్లను పంచి పెట్టలేవు. మరి ఆ వాటాదార్లు ఎవరు? వ్యవసాయదారులే. అందువల్ల ఒక మహారాష్ట్ర సంఘాన్ని నడపడం అంటే, అది కత్తి మీద సాము చేసినంత పనిగా వుంటుంది. ఇక ఇవి సరిగ్గా పని చేయాలంటే, చేయదగిన పనులు రెండే కన్పిస్తున్నాయి: (1) మమకారతలు అధికం అయ్యేట్లు చూడటం, (2) ఖర్చులు తగ్గించడం. ఈ రెండు పద్ధతులలోను తమ తమ రాష్ట్రాలలోని సహకార సంఘాలను నడిపించేందుకు ఎంత మంది ముఖ్యమంత్రులు సంసిద్ధులవుతారో, అది చూడవలసి వుంది.

1970—71 నాటికి ఆహార స్వయంసమృద్ధిని సాధించాలని గదా అనుకుంటున్నది. ఈ విషయాన్ని గురించి ఒకమాట చెప్పాలి. దేశంలో స్వయంసమృద్ధికిగాను 1970—71 నాటికి 12 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండించాలని లక్ష్యం పెట్టుకొన్నారు. ఆ లక్ష్యాన్ని సాధిస్తే స్వయంసమృద్ధి వచ్చినట్టే నంటున్నారు. అయితే ఆ గడువు నాటికి జరిగే జనాభా పెరుగుదలకు, ఈ లక్ష్యానికి పొంతన ఎట్లా వున్నదో అర్థం కాకుండా వుంది. 1961 లో జనాభాలెక్కల తీసిమ్మటి నుంచి ఇప్పటికి దేశంలో జనాభా 51 కోట్లకు పెరిగింది. ఈ లెక్కను 1970—71 నాటికి దేశం జనాభా 55 కోట్లు అవుతుంది. ఇప్పుడు అప్పటికి సాధించాలనుకుంటున్న 12 కోట్ల టన్నుల ఆహారధాన్యాల లక్ష్యము, అంతటి జనాభాకు సరిపోతుందా? ఆ విషయాన్ని గురించి ఆలోచించవలసింది ఇప్పుడే, ఇక్కడే.

లేఖలు

ఢిల్లీలో చేనేతవారి సత్యాగ్రహం

అయ్యా !

ఢిల్లీలో సత్యాగ్రహం చేస్తున్న చేనేత వారిని అభినందిస్తున్నాను.

భారతదేశ వస్త్ర పరిశ్రమకు సంబంధించిన విషయాలన్నీ కేంద్ర ప్రభుత్వము చేతిలో ఉన్నవి. చేనేత పరిశ్రమకు సంబంధించిన విషయాలన్నీ కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. ఇటువంటి పరిస్థితులలో చేనేత నాయకులు ఢిల్లీలోని పార్లమెంటు భవనం ముందు పెద్ద ఎత్తున సత్యాగ్రహం నడిపినట్లయితే కేంద్ర ప్రభుత్వములో కొంత కదలిక కలిగి చేనేత పరిశ్రమ విషయమై ఏదైనా అలోచించుటకు అవకాశం కలుగుతుంది.

ఇటీవల స్వర్ణకారులు ఢిల్లీలో పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు జేసి సత్యాగ్రహం జరిపినందువల్లనే కేంద్ర ప్రభుత్వములో కొంత కదలిక వచ్చి స్వర్ణకారుల సమస్యలపై ఆలోచించారు.

అదే విధముగా చేనేత నాయకులు ఢిల్లీలో పార్లమెంటు భవనం ముందు పెద్ద ఎత్తున చేనేత ప్రజా సమూహాలతో ప్రదర్శనలు, సత్యాగ్రహం జరుపుటకు ప్రయత్నించుట మంచిదిని నా అభిప్రాయము.

(ఏలూరు) జి. కోటయ్య,
(ప్రధాన కార్యదర్శి: ఆంధ్రప్రదేశ్ అఖిలభారత చేనేత కాంగ్రెస్).

• • •

కోళ్ళకు తెగుళ్లు

అయ్యా !

గుంటూరుజిల్లా పలువర్ల ప్రాంతములో కోళ్ళకు వ్యాధులు వచ్చి గుట్టలు గుట్టలుగా చనిపోవుచున్నవి. నెలరోజులనుండి రోగ నివారణ నుండి కూడకు ఎంత ప్రయత్నించినను మాకు లభించలేదు. కొనంతి గ్రామములో పశువుల వైద్యశాలయున్నది. అక్కడ విచారించగా పైకి వ్రాసినామని, మందులు లేవని చెప్పుచున్నారు. పంచిజాతి పశువులు, కోళ్ళ సంతతి వృద్ధికి ప్రభుత్వము కోటాను కోట్ల రూపాయలు వెచ్చించుచున్నది. కాని పశువులకు ప్రమాదకరమైన వ్యాధులు వచ్చినపుడు నివారణకై పరిష్కారమైన చర్య, సకాలములో తీసికొనుటవల్ల పశువులను పోషించువారికి విపరీత నష్టము సంభవించుటేగాక ప్రభుత్వము వెచ్చించే ధనమంతా బూడిదలో పోసిన పన్నీరు అగుచున్నది. గ్రామస్థులు మేకలు, పందులు యతి సమితి అధీన పందుండు పశుసంవర్ధకాధికారులు ఏమిచేయుచున్నారో ఆ భగవంతునికే తెలియాలి. కోళ్ళకు తగిలే వ్యాధి వల్ల నష్టము ఒక్క పలువర్ల గ్రామములోనే వేల రూపాయలలో యున్నది. దాదాపు ఈ ప్రాంత గ్రామము లన్నింటియందును ఇదే పరిస్థితి యున్నది. ఇప్పుడైనా కోళ్ళపెంపకం యతి సమితి అధీన పందుండు పశుసంవర్ధకాధికారులు, ఇతర అధికారులు ఈ ప్రాంత పశువుల, కోళ్ళ పెంపకందార్లకు సహాయ పడవలయునని విజ్ఞప్తి చేయుచున్నాను.
(పలువర్ల) కె. వెంకటేశ్వరు

రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం

(1వ పేజీ తరువాయి)

ఇంగా వుపజులనందని ఆయన కాంగ్రెస్ సభ్యులను కోరారు. ఆయన కోరిక పాటించబడలేదు.

కొంతసేపు తర్వాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నాథులీయన్ సభలోనికి వచ్చి, స్పీకర్‌కు సహకరించవలసిందిగా కోరారు. ఆయనను కూర్చోబెట్టడానికి కొందరు కాంగ్రెస్ సభ్యులు ఆయన వద్దకు వెళ్లారు.

ఆ తర్వాత ప్రతిపక్ష సభ్యులు పెక్కురుంది తమ స్థానాలు విడిచివెళ్లి ప్రభుత్వపక్ష స్థానాల్లో కూర్చొన్నారు. స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ విజయ్‌సింగ్ సుక్రానా ముఖ్యమంత్రి స్థానంలోను, మరొక స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ విజయ్‌సింగ్ రావత్ హోంమంత్రి శ్రీ దామోదరశర్మాస్ కుర్చీలోను కూర్చొనటం కనిపించింది.

ఎమ్. ఎస్. పి. వర్గం నాయకుడు శ్రీ రాంకిషన్, శ్రీ భైరాన్‌సింగ్ ప్రభుత్వపక్ష స్థానాల్లో కూర్చున్నారు.

సభలో ముఖ్యమంత్రిని మాట్లాడనివ్వకపోవటం అయితే మొదటిసారి అని శ్రీ భైరాన్‌సింగ్ వ్యాఖ్యానించారు.

సభలు - సమావేశాలు

తెనాలి డివిజన్ గ్రామోదోగుల లత్యవసర కార్యవర్గ సమావేశము ది 22—7—67 శనివారం సాయంత్రం 2—30 గంటలకు తెనాలిలో శ్రీ రాకుమారు శంకరుని సభ్యత్వమందు జరుగునని కార్యదర్శి శ్రీ పి.సి.వి.పి. శర్మ తెలియచేస్తున్నారు.

** దినఫలం **

మాతవ వ్యవహారాలకు : జూలై 22 శనివారం మంచిది. 23 ఆదివారం మంచిది.

ప్రయాణానికు : జూలై 22 శనివారము మంచిది. నక్షత్రం మంచిది. (స్థిరయోగం సామాన్యం). 23 ఆదివారం తిథి మంచిది. (ఉదయం గం. 6—4 వరకు గదాయోగం మంచిదికాదు. తరువాత మాతంగ యోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : జూలై 22—వృత్తివ్యాపారాల్లో అప్పుడప్పుడు కొద్ది చికాకులు కలిగినా, మొత్తంమీద ఆదాయం బాగానే ఉంటుంది. వ్యాపారంలో ఇదివరకు మీ ఎదుట ముభావంగా ఉన్నవారుకూడా ఇప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. వృత్తిలోమీకు మనస్సుండు ఉపయోగించుచల మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవప్రాప్తాలు బాగా ఉంటాయి. అనుకూలమైన స్థానమునకు మార్పుబడగలరు. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. రక్తసంబంధమైన అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు సాధారణంగా కృషిలో కొనగలరు.

22 7 67 శనివారం

శక సం. 1889 ఆషాఢ మాస 31

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో మీ పనితనం బాగా ఉంటుంది. ఇంధుమిత్రులనుకల్పుకొంటారు. విద్యార్థులు కాలేజీల్లో పాల్గొంటారు. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరుతాయి. అర్థకష్టాలు బాగా ఉంటాయి. మాతవ వ్యవహారాలు లాభించవు. విద్యార్థులు కాలేజీల్లో పాల్గొంటారు. పునర్వసు నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో చాలా క్రమమీద వృద్ధిని సాధించగలరు. ఆడంబరంకోసం వ్యయంచేస్తారు. సాటివారితో మాటపట్టింపులు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కన్య

వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. మాతవవ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్పుకుంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొదటా లాభం తగ్గుతుంది. ప్రయాణాలు క్రమమీద ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. విశాఖ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

వృశ్చికం

వ్యాపారంలో సాటివారి పోటీని ఎదుర్కొవి అనుకూలతను సాధించగలరు. అధికారులపట్ల జరుగునలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. మూల నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

మకరం

వృత్తి వ్యాపారాల్లో ఇదివరకు విరుడిన చికాకులు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. బంధుమిత్రులనుకల్పుకొంటారు. విద్యార్థులు కాలేజీల్లో పాల్గొంటారు. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కుంభం

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సోదరులతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. సాంఘిక కార్యక్రమాలకు మార్పులువస్తాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

మీనం

వృత్తిలో లాభదాయం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. మంతానికి శ్రేయస్సుతోపాటు లభిస్తాయి. మనోభావ విషయాలను తెల్పుకోలేరు. రేవతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

— మహేష్

ఆంధ్రప్రదేశ్

గోదావరి పుష్కరాలు

సెప్టెంబర్ 7 నుంచి 26 వరకు జరపాలనినిర్ణయం

రాజమండ్రి, జూలై 21 : గోదావరి పుష్కరాల కమిటీ జిల్లా కలెక్టరు అధ్యక్షులు, సబ్ కలెక్టరు (రాజమండ్రి)కార్యదర్శి, జిల్లా పోలీసు సూపరింటెండెంటూ, జిల్లా వైద్యాధికారి, రవాణాశాఖ ఉద్యోగి, మున్సిపల్ కార్యదర్శి, ఆరోగ్య అధికారి, జిల్లాపరిషత్ కార్యదర్శి, జిల్లాసమ్మేళనాల అధికారు కాసనసభ్యుడు (రాజమండ్రితాలూకా వారు) పార్లమెంటు సభ్యులూ అయిన శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ కడ్డి సుబ్బారావు సభ్యులుగా ప్రభుత్వం ఏర్పరచారు.

ఈ సంఘంవారు వేర్వేరు విభాగాల నిర్వహణ అజమాయిషీ కట్టుదిట్టంగా ఉండేందుకుగాను 12 విభాగ ఉపసంఘాల నియమించారు.

యాత్రికుల నివాసాలు 'మున్సిపల్ కాలనీ' లో 78 షెడ్లు నిర్మించ నిర్ణయించారు. పుష్కరాలు సెప్టెంబరు 7వ తేదీనుంచి 26వ తేదీవరకూ జరుప నిర్ణయించారు.
(స్వ.)

ఒరిస్సా ముఖ్యమంత్రిపై హక్కుల తీర్మానం

శాసనసభలో ప్రతివాదనపై సభాపతి నిర్ణయం వాయిదా

భువనేశ్వర్, జూలై 20 : ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పింగ్‌లేపై ప్రతిపాదించబడిన సభా హక్కుల తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టటానికి అనుమతి ఇచ్చే విషయమై రూలింగ్‌ను ఒరిస్సా శాసనసభాపతి శ్రీ నందకిశోర్ మిశ్రా నేడు వాయిదా వేశారు.

సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించదలచిన శ్రీ నిళబుజీకుంటియా (సి.ఎస్.పి.) ప్రసంగిస్తూ జూలై 11వ తేదీన ప్రభుత్వం జారీచేసిన పత్రికాప్రకటన ఆధారంగా తాను ఈ తీర్మానం ప్రతిపాదించవలసినట్లు చెప్పారు. విజయవాడకు చెందిన ఒక సంస్థకు బుల్‌డోజర్లు సరఫరాకు 25 లక్షం రుణం ఇవ్వటంలో రాష్ట్రప్రభుత్వ అధినేత కార్యదర్శి శ్రీపడికి పాత్రలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ సంస్థ బుల్‌డోజర్లు సరఫరా చేయలేదు, తీసుకున్న రుణం చెల్లించనూ లేదు.

కాసనసభ ఈ అంశాన్ని చర్చిస్తుండగా పత్రికల్లో ప్రచురించినదానిని సరిదిద్దుటకుగాని మిషతో పై ప్రకటనచేశారనీ, ఇది సభా హక్కులకు భంగకరమనీ శ్రీ కుంటియా వాదించారు.

ఇజ్రేల్ కు అణుబాంబు

లండన్, జూలై 21 : అణుబాంబు తయారుచేయగల సాంకేతిక పరిజ్ఞానం తమకు కలదని, అన్యస్త్రాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, రెండు లేదా మూడు సంవత్సరాలలో బాంబుతయారు చేయగలమని "ఇజ్రేల్ లో ప్రముఖ అణుశాస్త్రజ్ఞుడు విన్న ఇక్కడ వెల్లడిచేశారు. కానీ ప్రస్తుతం తమ ప్రభుత్వం అణుబాంబు నిర్మాణాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నదన్నారు.

అణుధార్మిక శాస్త్రాచార్యుడు, విజిటింగ్ పరిశోధనాచార్య డైరెక్టర్ జనరల్ అయిన అయోస్ డి— మరీల్ యు. పి. ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మా వద్దనుకుతూ, అణుబాంబు నిర్మించుట పొంకేలక పరిజ్ఞానం ఇజ్రేల్‌లోపాటు, భారత్, పశ్చిమ జర్మనీ, జపాన్, స్వీడన్‌కు కలదని చెప్పారు. వస్తోందని ఆయన చెప్పారు.

చక్కెర, మైదా, రవ్వ లేక హోటళ్ళ బంధులు

ప్రభుత్వ పంపిణీ విధానంపై విమర్శ

విజయవాడ, జూలై 21 : పట్టణంలోని హోటళ్ళకు పంచదార, మైదా, బొంబాయి రవ్వ, గోధుమలు మొదలైనవాటిని ప్రభుత్వం సప్లయి చేస్తున్న పద్ధతిపట్ల హోటళ్ళ యజమానులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడలో 135 మంది సభ్యులతో హోటల్స్ యజమానుల సంఘం ఒకటి చాలా కాలంక్రితమే ఏర్పాటై వున్నది. యిందులోని సభ్యులకు నెలకు 235 క్వింటాళ్ళ చక్కెర, 200 క్వింటాళ్ళ మైదా, 150 క్వింటాళ్ళ బొంబాయిరవ్వ, 150 క్వింటాళ్ళ గోధుమలు కావలసి వస్తాయి. యిందులో చక్కెరపిమాణం మిగిలినవాటిని మొన్నటివరకు భారత ఆహార సంస్థవారే సరఫరా చేసేవారు. అయితే ఆ సంస్థ మైదా, రవ్వ, గోధుమలను తమ అవసరాలకు సరిపడినంతగాకాక, ఒక్కొక్క సరకు దప్పాకు 25 నుంచి 50 క్వింటాళ్ళవరకు మాత్రమే సప్లయి చేసిందని సంఘం ప్రతినిధి ఒకరు నడెక్కడ చెప్పారు.

అయినప్పటికీ పిటి సప్

★ మార్కెట్ ధరలు ★

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, జూలై 21 కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉప్పుగూడ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. రక్త జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	230—250
5. కందులు	130—135
6. ఎర్రకందులు (చిన్నవి)	120—126
7. పెసలు	135—145
8. మినుములు	170—190
9. లంకెలు	—
10. శనగలు	165—168
11. ఉలవలు	68—70
12. తెల్లనువ్వులు	170—185
13. మిర్చి	240—300
14. ఎండుమిరప	25 —380
15. ఉల్లిగడ్డ	23—28
16. గోధుమలు	140—145
17. ఎర్ర గోధుమలు	—
18. కుక్క గోధుమలు	—
19. కుసుమలు	105—108
20. నువ్వులు	235—250
21. ఖరీఫ్ పసుపు చిన్నది.	150—155
22. ఖరీఫ్‌పసుపు పెద్దది	245—250
23. ఆముదాలు	134—136
24. వత్తి గింజలు	70—73
25. మంచిమాపె	38.00
26. పెద్ద కందిపప్పు	182—184
27. చిన్న కంది పప్పు	172—174
28. మినుప్పప్పు	270—275
29. పెసరప్పు	190—192
30. శనగప్పు	—
31. పిండిశనగప్పు	185—186
32. లంకప్పు	—
33. ధనియాలు	148—175
34. జీలకర్రలు	145—150

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 21: సముద్రపు ఆవుపులుగారి వంద్రదయ్య, వెండి బంగారం, పరుకులు, సత్యనారాయణ్ ఖజాన్, హైదరాబాద్, పోస్ట్ బాక్సు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 349.00
2. వెండి 10 గ్రాములు	రు. 3.60

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూలై 21: విజయవాడ రీజియల్ ఆగ్రిమార్కెటింగ్ డైరక్టరు నేడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన 20.7.67నాటి టోకు ధరలు (ఒక్కింటాలో 100 కిలోగ్రాములు లేక 220పౌండ్లు)

ధాన్యం

నంబరు	క్రొత్తవి	75 కి. 100 కి.
విజయవాడ	రు.	37.13 49.50
కాకినాడ		37.13 49.50
బి. ఇ. టి. 24		37.13 49.50
అక్కుల్లు		
విజయవాడ		31.13 41.50
తాడేపల్లిగూడెం		31.13 41.50
కాకినాడ		31.13 41.50
ఆముదాలవలస		— —
నువ్వుకప్ప కొలుకులు		
తాడేపల్లిగూడెం		34.13 45.50
కాకినాడ		— —
పప్పులు :		
ఆముదాలవలస		— —
మొలకలొలుకులు		
నెల్లూరు		37.13 49.50
జి. ఇ. టి. 24		— —

మిల్లు బియ్యం

నంబరు	క్రొత్తవి	100 కి.
జి. ఇ. టి. 24		78.02
విజయవాడ		78.02
కాకినాడ		78.02
అక్కుల్లు		
విజయవాడ	క్రొత్తవి	66.50
తాడేపల్లిగూడెం		66.50
కాకినాడ		66.50
ఆముదాలవలస		—
నువ్వు కప్ప కొలుకులు		
తాడేపల్లిగూడెం		71.93
నంబర్లు : నెల్లూరు		—
నువ్వులు : ఆముదాలవలస		—
మొలకొలుకులు (నెల్లూరు)		78.02

వేరుశనగ

కాయలు (విజయవాడ)	113.04
నంద్యాల	—
ఆదోని	114.25
విజయనగరం	130.00
నువ్వు (విజయవాడ)	193.75
నంద్యాల	—
ఆదోని	190.00
విజయనగరం	206.66
మూసి (విజయవాడ)	391.00
నంద్యాల	—
ఆదోని	375.00
విజయనగరం	411.11

అపరాలు

కందులు (విజయవాడ)	180.00
గుంటూరు	128.00
ఆముదాలవలస	—
పెసలు (విజయవాడ)	182.00
గుంటూరు	200.00
ఆముదాలవలస	—
పెసలు (విజయవాడ)	140.00
గుంటూరు	150.00
ఆముదాలవలస	—
మినుము (విజయవాడ	—
గుంటూరు	165.00
గుంటూరు	155.00

ఆముదాలవలస		—
చింతపండు		
కొయిలాయలవ	1 వ రకం	—
	2 వ రకం	—
విత్తూరులో	1 వ రకం	300.00
మదనపల్లి :		—

జొన్నలు

అనంతపురం	తెల్లవి :	58.50
కర్నూలు	పచ్చవి :	—

బొబ్బర్లు

గుంటూరు	మొదటిరకం	—
	మూడవరకం	—
కొయిలాయలవ	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—
విత్తూరు	మొదటిరకం	200.00
	రెండవరకం	170.00
	మూడవరకం	152.00
నాకేపల్లి గూడెం	మొదటిరకం	210.00
	రెండవరకం	150.00
ఆముదాలవలస	మొదటిరకం	195.00
	రెండవరకం	180.00
	మూడవరకం	170.00

జీడిపప్పు

పేటపాలెం	అనకాపల్లిరకం	840.00
	ఇండియన్	—
	బర్మా	750.00
	గుర్కాలు	613.44

మిర్చి

గుంటూరు	ఉ. 2. ఒకటవరకం	300.00
	ఉ. 2. 2వ రకం	280.00
	ఉ. 2 తర్లరకం	—

నెయ్యి

	వల్పాడు	తేజవాడ
గుంటూరులో	—	—
ఒంగోలులో	970.00	—

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	350.00	390.00
రాజమండ్రి	350.00	—
పాలకొల్లు	330.00	360.00

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	—
	కొమ్ములు	—
	గుండలు	—
కడలో	కొమ్ములు	195.00
	గుండలు	210.00

జనపవార

విజయవరం :	మొదటిరకం	103.15
	రెండవరకం	99.13
	మూడవరకం	89.75
ఆముదాలవలసలో :	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—

ప్రత్తి :

పెద్దాపురం :	పి. 216 ఎస్.	180.00
ఆదోని :	పొడవు	—
	లట్టి	—
ఆదోని :	మాది : పొడవు	361.00
	లట్టి	405.00

మద్రాసు మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 21

వెండి కిలోగ్రాము	రు. 370—00
వెండి పిల్లరేకల 10 గ్రాములు	రు. 3—80

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 158.00

వేరుశనగగింజలు

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడి రు. 360—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 150—00

ఆముదం

100 కిలోగ్రాములు	
తిరువళ్లూరు	రు. 320—00

కొబ్బరినూనె

కోలక్	రు. 88—00
బంకా	రు. 87—50
	రు. 87—50

వేరుశనగ పిండి

72 కిలోల బస్తా	44—50

పాఠ్యగ్రంథాలకు విద్యార్థుల పాట్లు

పంపిణీ విధానంలో లోపాలు: పుస్తకాలు లభించక పాఠాలు ప్రారంభం కానిస్థితి

విజయవాడ, జూలై 19:

విజయవాడలో పాఠ్యగ్రంథాల పంపిణీ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైనది. ప్రభుత్వంవారు ప్రచురించిన పాఠ్యగ్రంథాల విషయంలో కొన్ని తరగతులకు సంబంధించిన కొన్ని పాఠ్యపుస్తకాలు యింతవరకు విడుదలే కాలేదు. వచ్చియి అయిన పుస్తకాలు చాలాభాగం బ్లాక్ మార్కెట్‌లో లభిస్తున్నాయి.

ప్రభుత్వ ప్రచురణలలో తొమ్మిదవ తరగతి ఇంగ్లీషు పాఠకం, ఉపవాచకాలు ఇంతవరకు మార్కెట్‌లోనికి రానేలేదు. కాంపోజిట్ తెలుగు పుస్తకములు తగినంతగా సప్లయి కాలేదు. మూడవ తరగతి తెలుగు పుస్తకం అయితే తరగతి సాంఘికశాస్త్రం, నాల్గవ తరగతి సామాన్యశాస్త్రంకూడా సప్లయిలో లేవు.

ప్రభుత్వంవారు ప్రచురించే పాఠ్యగ్రంథాలను పుస్తకవిక్రేతలకు, పంచాయతీ సమితులకు క్రమబద్ధంగా పంపిణీచేయడంకోసం విజయవాడలో ప్రాంతీయ డిపోను ఏర్పాటుచేశారు.

కృష్ణా, గుంటూరు, నెల్లూరు గోదావరి జిల్లాలకు కావలసిన పాఠ్య గ్రంథాలను ఈ డిపోనుంచే పంపిణీచేయవలసి ఉంది.

విజయవాడలోనే ఈ డిపో ఉన్నాకూడా విజయవాడ విద్యార్థులందరికీ ఇంకావరకు పూర్తిగా పుస్తకాలు అభ్యంకాలేవు. ఇక మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి వూహింపతీరదు.

డొంగ ఏజన్సీలు: బ్లాక్ మార్కెట్

ఈ డిపోనుంచి సరుకును పొందిన తరువాత పుస్తక విక్రేతలు ఏజెంట్లుగా నమోదు చేసుకున్నారు. సరుకు పద్ధతిప్రకారం ఈ ఏజెంట్లకు సమానంగా పంపిణీ చేస్తున్నారు. అయితే ఇందులోకూడా కుంభకోణం జరుగుతోందని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. ఉదాహరణకు: విజయవాడకు చెందు పుస్తకాలు వచ్చాయనుకుంటే, ఆర్డర్లు ఇచ్చే ఏజెంట్లు నడుస్తుంది ఉంటే ఒక్కొక్కరికి నూరు చొప్పున పంపిణీ జరుగుతుంది. అందుకని కొందరు విక్రేతలు వాళ్లందరు దినామీ ఏజెన్సీ లనుపెట్టి, ఒక్కరే వాళ్లందరు పంపిన పుస్తకాలను సంపాదిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నవి. అలాకాక ఫ్రీన్సీ వ్యాపారస్తులు కర్నీ దుకాణాలవారుకూడా ఇలా ఏజెన్సీ సంపాదించారని వదంతి. వారి ఉద్దేశ్యం ఈ పుస్తకాలు లభిస్తున్నవి.

దీనివల్ల మిగిలిన పుస్తక విక్రేతలు ఉద్దేశ్య పుస్తకాలు అమ్మబోగానే ఈ దినామీ ఏజెంట్లు తమ దగ్గర ఉన్నవరుకుతో బ్లాకుమార్కెట్ వ్యాపారం మొదలుపెడుతున్నారని తెలిసింది. ఉదాహరణకు 9వ తరగతి లెక్కల పుస్తకం అసలు ధర 2—80 రూపాయలుగా ఉంది. దీనిని బ్లాకుమార్కెట్‌లో రు. 3—80 వరకు అమ్ముతున్నట్లు వినికిడి. ఇలా దినామీ ఏజన్సీల వల్ల నిజాయితీగా వ్యాపారం చేసేవారికి దెబ్బ తగులుతోందని, పరుకు వచ్చినప్పుడు తమ కోటా చాలా తక్కువగుపోతోందని కొందరు విక్రేతలు చెప్పారు.

ఇలా ఉండగా ఎస్.సి.ఇ.ఆర్.టి. పాఠ్యగ్రంథాలలో హిందీ, తెలుగు పుస్తకాలు మొన్న మొన్నటివే చాలా లక్షల్లు పరిమాణంలో వచ్చాయి. వీటిని పాఠశాల కొందరు విక్రేతలు అవుస్తకాల కొరకు అనగా తీసుకుని హిందీ పుస్తకాన్నికూడా కొంటే తెలుగు పుస్తకాన్ని ఉచితమని అంటున్నారు. అంటే కొందరు కైదులుకూడా కొంటేనేగాని అసలు పుస్తకాలను ఇవ్వమంటున్నారని చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తున్నారు. అసలు పుస్తకం ఖరీదు మూడు రూపాయలు ఉంటే కైదుల ధర రెండు రూపాయలు ఉంటుంది. దీనిలో విక్రేతకు అటు మిగిలిపోయిన కైదులు అమ్ముడు పోతాయి. ఇటు పెద్దలాభం వస్తుంది. తెలుగు, హిందీ పుస్తకాలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు ప్రచురిస్తున్నారు. వారు సీరియల్ ప్రకారము సప్లయి చేయడం వల్ల ముందు పొందినవారు బ్లాకుచేయడానికి వీలవుతోంది. తెలుగు పుస్తకం ఖరీదు 25 శాతమంది విద్యార్థులు మాత్రమే అందాలంటున్నారు. తెలుగు పుస్తకం అసలుకు 2—25 ఉంటే బ్లాకులో నాలుగు రూపాయలవరకు అమ్ముతున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఇంగ్లీషు పుస్తకాన్ని ఏనాడో విడుదలచేయగా, వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు ఇంత ఆలస్యంగా సప్లయి చేయడాన్ని విక్రేతలు నిరసిస్తున్నారు.

ఇక ప్రభుత్వ ప్రచురణ గ్రంథాలను తమకానివెళ్లడానికి ఇబ్బందులన్నవి ఇరవై ఇబ్బందులుండేవన్నవారు ఇప్పుడు సమకూర్చేసిన నాల్గయిదు రోజులు ఉండేవరకే వస్తోంది. దీనివల్లనుండి లాభం పడినవారు పడిపోవడం వలని వస్తుందని కొందరు చెప్పారు. దీనివల్ల విక్రేత ప్రభుత్వము ఇచ్చే కమీషన్‌కంటే ఎక్కువ మొత్తములో బట్టి అవుతోంది. దానివల్ల వారు పుస్తకాలను తమ లాభాలకు తీసుకునివెళ్లి ఎక్కువ ధరకు అమ్మవలసి వస్తోంది.

గుడివాడలో అయితే రామ్మిదవ తరగతి ఆరు పుస్తకాల సెట్టును అసలు ధర రు. 9.30 అయితే 12 రూపాయలవరకూ కూడా విక్రయిస్తున్నట్లు తెలిసింది.

విజయవాడ ప్రాంతాలు డిపోలో సిబ్బందిలో సరిపడినంతమంది లేకపోవడం వల్ల పుస్తకాలు వ్యవహారాలను చూడవలసివస్తోంది. ఈ డిపోనుంచి రాత్రి ప్రొద్దు పోయిన తర్వాత పాఠ్యగ్రంథాలు కొన్నిచోటా దాకాలకు చేరుతున్నట్లు అరోపణలు వినవస్తున్నవి.

విక్రేతల సూచనలు

ఈ అస్తవ్యస్త పరిస్థితిని నివారించడానికి కొందరు విక్రేతలు ఈ క్రింది సూచనలు చేశారు:

అమ్మకంపన్ను చట్టం క్రింద సమోదైన వారికిమాత్రమే ఏజెన్సీలను ఇస్తే దినామీ ఏజెన్సీల సమస్య ఉండదు. అంతేకాకుండా పుస్తకాలు క్రమబద్ధంగా పంపిణీ అవుతాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు పదిశాతం కమీషన్ ఇచ్చి పాకింగ్ ఖర్చులుకూడా వారే పెట్టుకొంటున్నారు. ప్రభుత్వం మాత్రం తాము ప్రచురించే గ్రంథాలకు ఎనిమిది శాతం కమీషన్ మాత్రమే ఇచ్చి మిగతా ఖర్చులను తీర్చుకోమంటున్నారు. ప్రభుత్వంకూడా 15 శాతంవరకు కమీషన్ ఇస్తే బ్లాకుమార్కెట్ బాధలకు తగ్గదావి ఉంటుంది.

పాఠ్యగ్రంథాల ప్రచురణను సీజన్ నాటికి పూర్తిచేస్తే విద్యార్థులకు సకాలంలో అందుతాయి.

విజయవాడ డిపోకు పంపే పుస్తకాల సంఖ్య పెంచాలి. దినామీ మొదలైన డిపోలకు ఎక్కువ పంపిస్తున్నారని, విజయవాడకు చాలా తక్కువగా పంపిస్తున్నారని, అసలు లోపం హైదరాబాదు పంపిణీ ప్రధాన కార్యాలయంలోనే ఉందని ఒక విక్రేత ఆరోపించారు.

తల్లిదండ్రుల అభిప్రాయం

ఇటువంటి పరిస్థితివల్ల తల్లిదండ్రులు చాలా అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు.

ఏ పాఠశాలకు ఆ పాఠశాలకు కావలసిన పుస్తకాలను సప్లయిచేస్తే బాధలుండవని వారు అంటున్నారు. ప్రభుత్వాధ్యాయులు విద్యార్థులనుంచి పాము పనులుచేసి కావలసిన పుస్తకాలను ఒక సారిగా తెచ్చి పంపిణీ చేయాలని వారు సూచిస్తున్నారు. ఇలా చేసినా కొన్నిచోట్ల, కొన్ని పుస్తకాలు పాయుకూడా కైంకర్యం జరుగుతోందని కొందరు అంటున్నారు.

పేదు పంచామృతం: లోన మూడు పరులు

తొమ్మిదవ తరగతికి "పంచామృతం" అని ఉపవాచకాన్ని పెట్టారు. పంచామృతం అంటే అయిదు అమృతాలు. కాని లోన చూస్తే మూడు "అమృతాలు" ఉన్నాయి. అదేతరగతికి చెందిన ఒకటేమో కైదులో మాత్రం మొత్తం అయిదు "అమృతాలు" ప్రమిత పద్యాలు. ఈ ఉపవాచకంలో అసలు అమృతాలు ఎన్ని ఉన్నాయి? లేక అయిదు బదులు మూడు ప్రచురితమయ్యాయో తెలియక విద్యార్థులు అధ్యాపకులు తికమక పడుతున్నారు.

నాల్గవ తరగతి ఉపవాచకం విషయంలో ప్రభుత్వం ప్రచురించడిగాక పాత ఖాతకాలను (బారతి రీడర్)ను చెయ్యకోమని ఉపాధ్యాయులు పిల్లలను ఒత్తిడి చేస్తున్నట్టు పిల్లలు తమ ఉగ్గరకు ప్రభుత్వ పుస్తకాలను వాడనుచేయడానికి వస్తున్నారని ఒక విక్రేత చెప్పారు.

కొన్ని పుస్తకాలు కొంతమందికే సప్లయి కావడంవల్ల, కొన్నిపుస్తకాలు అసలు మార్కెట్‌లోకే రాకపోవడంవల్ల పాటశాలల్లో ఇంత పరకు పాఠాలు చెప్పడం ప్రారంభం కాలేదు. కొన్ని పాటశాలల్లో అక్టోబరుకు పాఠాలు ప్రారంభంకావని అధ్యాపకులు చెప్పినట్లు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పుకున్నారు.

విద్యార్థులు పాఠాలు చేయించుకుని ఇంట్లకు రావలసివస్తున్నారు. దీనిలో అధ్యాపకులకు గిరాకీ పెచ్చుగా, తల్లిదండ్రులకు అనవసర వ్యయం తగిలి, పిల్లల చదువు ఆగిపోక ఒక బాధగా తయారైంది.

రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధికి పథకాలు

మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 21:

వ్యవసాయరంగం పురోగమనానికి అంకురార్పణ జరిగిందని, అమలుకై తీవ్రపట్టుదలకు పెక్కు పథకాలు ప్రభుత్వం ముందున్నవని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి శాసనసభలో హామీ యిచ్చారు.

వ్యవసాయం, పశుసంవర్ధన, సహకారాలు సమ్మిళితమై జరిపిన చర్చకు నిన్న సాయంత్రం శాసనసభలో సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సభాపతి శ్రీ బి. ఏ. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

రైతులకు ఎదురవుతున్న సమస్యలను సమస్యలు క్రమక్రమంగా పరిష్కరించడానికు తాము సంతోషిస్తున్నామని మంత్రి అన్నారు. రైతులకు ఎదురవుతున్న సమస్యలను, వారి కష్టనష్టాలను, అవసరాలను గురించి చర్చించేందుకు దీనిని ఒక వేదికగా అంగీకరించి శాసనసభ వ్యవసాయిక సమావేశం జరపాలని తాము కోరుతున్నామని ఆయన తెలిపారు.

రైతులకు అవసరమైన నీరు, విద్యుత్తు, ఎరువులు, తక్కువ బుణాలు మొదలైనవి సమకూర్చటమే అత్యుత్తమమైన భూమాయస్కరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్యం నెరవేరితే రాష్ట్రం రాబోయే ఆహార ధాన్యాలను, యితర పంటలను సంతృప్తిగలదని చెప్పకోవచ్చునని, పారుగు రాష్ట్రాలకు కూడా సహాయపడవచ్చునని ఆయన అన్నారు.

అయితే సమస్యలు మొదలైనవాటిని పాయువా పరిష్కారాలు, యితరుల పరిశీలన లోపాలకు జరిగిన విచ్ఛిత్తి, కార్యక్రమం సమన్వయల్లో రైతులకు సహకారమని అయినవి తొలగించడానికి సహకారం కొనకూర్చా అన్నారు.

పాడుపై ఎక్కువగా దృష్టి కేంద్రప్రభుత్వాన్ని నూరుకోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నదని, అందువల్ల పాడుకు ఉత్పత్తి జరిగే ప్రధాన కేంద్రాలలో ఒకటైన ఆంధ్రకు అవసరమైనంతమేరకు అందజేయాలనిఅడగనన్నారు.

రుణాలలో 16 వందలమంది వ్యవసాయ కార్మిక పట్టభద్రులు రయారైతే వారిలో 6 వందలమందికి మాత్రమే ప్రభుత్వోద్యోగాలు కలుగుతున్నాయని వీరు ఉన్నందున, ఈ పట్టభద్రుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని వీరు చేయూత అని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు.

16 నుంచి 13 అర్హతలుంచి ప్రజలకు సమకూర్చిన పశుసంవర్ధక కార్యక్రమాలను పట్టిష్టపరచడానికి రైతులకు సహకారం అందించడం, అలుసుపడకుండా పథకాలను అమలు పరిచారు. పశుసంవర్ధకశాఖ కార్యక్రమాలను కూడా విస్తరించడంవలనివున్నవి అన్నారు.

మంత్రి ప్రసంగం ముగిసిన తరువాత సభ్యులు ఆయా పథకాలు అమలు పరచడం కొరకు సలహాలు అడుగుతూ సవరణలు ప్రతిపాదించారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభలో ముష్టియుద్ధం

తీవ్ర గందరగోళంమధ్య అరగంట సేపు సభ వాయిదా

కలకత్తా, జూలై 20:

బెంగాల్ కాంగ్రెస్ సభ్యుడొకరిని కాంగ్రెస్ సభ్యులు కొందరు ఎత్తుకొనిబోయిన సమస్యపై నేడు పశ్చిమ బెంగాల్ శాసనసభలో కాంగ్రెస్, వామ్ పక్ష సంఘటన సభ్యులమధ్య సంఘర్షణ జరిగి, ముష్టియుద్ధానికి దారితీసింది.

కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. శ్రీ అనుల్ హాక్ ఇంటిలో నిర్బంధింపబడిన శ్రీ జగదీశ్‌పాండాను నేడు విడిపించారు. ఆయన నేడు సభకు హాజరైనారు. గందరగోళం మధ్య సభాపతి బిజయకుమార్ బెనర్జీ సభను అరగంటసేపు వాయిదావేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ ఒకసారి తీర్మానాలకు సమాధానమిస్తూ ఈ సందర్భంలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. శ్రీ అనుల్ హాక్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

శ్రీమతి గీతాముఖర్జీ సాదాన తీర్మానాలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూనే అధ్యక్షస్థానం వద్ద సభ్యులు "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు. అవలక్షణం కాంగ్రెస్ సభ్యులుకూడా విగ్రహరా మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె.ఎన్. తాపగుప్తా ఏదో చెప్పదానికి ప్రయత్నించారుకాని గందరగోళం మధ్య ఆయన మాటలు వినబడలేదు.

డాక్టర్ నలినాక్షమ్యాల్ (బంగ్లా కాంగ్రెస్) మాట్లాడుతూ వామపక్ష అవకాశవాదులు (ప్రతిపక్ష నాయకులు) విన్న ఖండించారని, కాని వేదు అ వాళ్ల విజయని ముజువలుపడవలసివస్తుందన్నారు. అందువల్ల ఈ సమస్యను సభాధ్యక్షుల సంఘంపై నిర్వహించాలని ఆయన సభాపతికి విజ్ఞప్తిచేశారు.

వామపక్ష ఒక ప్రకటనచేయడానికి లేచి నిలబడ్డారు. వామ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడు శ్రీవిజయ్‌సింగ్‌నహార్ లేచి తాను మాట్లాడడానికి ముందు అవకాశమివ్వా అన్నారు. తాపై గందరగోళం జరిగి సభ్యులు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకున్నారు.

ఈ గందరగోళంమధ్య ప్రధాన విపక్షనేత శ్రీ కమలగుహ, సంరికొందరు కాంగ్రెస్ సభ్యులు స్థానాలపైపు వెళుతుండగా, డాక్టర్ గోపికాలంజన్‌మిత్రా (జాం) వక్షసంఘటన సభ్యుని ఒకరిని సవాలుచేస్తూ ఉండడం కనిపించింది. మరికొందరు కాంగ్రెసు సభ్యులు కూడా ముందుకు వచ్చారు. ఘర్షణ ప్రారంభమై ముష్టియుద్ధానికి దారితీసింది. పరితంగా ఇద్దరు సభ్యులు స్పృహతప్పారు. అసెంబ్లీ పత్రికావిలేఖరులు టేబిల్ తలగతోయుఖఢింది. కుర్చీలు ఒకరిపై ఒకరు విసురుకున్నారు. సభాపతి అరగంటసేపు సభను వాయిదా వేశారు.

సభ పునః సమావేశం కాగానే ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ మా పైనుంచి ఈసంఘటనపట్ల విచారవ్యక్తంచేశారు. సభలోని ప్రతి సభ్యుడు లక్షమందికిపైగా ప్రజలకు ప్రతినిధి అని, అయినప్పటికీ కార్యకలాపాలు సాగేటట్లు చూడడం మా బాధ్యత అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె.ఎన్. తాపగుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, అయితే ఇంతటి సంఘటనలు సభలో జరగడానికి సభాధ్యక్షులవారిని బాధ్యులుగా ఆయన కోరారు. సభాపతి ఈ ఇద్దరు నాయకులను అభినందిస్తూ సభ్యులందరు తాపోయులనినట్లుగా సభ్యులందరికీ విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసేతర పార్టీ సభ్యులు తమను బలవంతంగా తీసుకెళ్లి నిర్బంధంలో పెట్టినట్లు ఆరోపిస్తూ శ్రీ పాలసదాస్ భట్టాచార్యలు ప్రకటనచేయగానే సభలోపల్లి కొంతసేపు గందరగోళం జరిగింది.

మద్రాసు నగరం ప్రత్యేకంగా పరిపాలిక సంఘం ఏర్పాటు చేయనున్నట్లు అవ్వాయరై ప్రకటన

మద్రాసు, జూలై 18: మద్రాసుతాత్కాలికి ప్రత్యేకంగా ఒక ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయదమన్నట్లు నేడు రాష్ట్ర శాసన మండలిలో ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ప్రకటించారు.

అగ్రిఫ్రిటియిషన్ బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ అన్నాదురై సమాధానమిస్తూ, ఈ సంఘం తేలలు నలభై సంఘంగా మాత్రమే ఉంటుంది దిన్నారు.

ఈ విషయాన్ని గురించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. వెంకట్రామన్‌తో తాము సంప్రదించగలమన్నారు. శ్రీ వెంకట్రామన్‌ను కేంద్రప్రభుత్వం ప్రణాళికాసంఘంలో సభ్యునిగా నియమించింది.

శ్రీ వెంకట్రామన్ అంతకుముందు మాట్లాడుతూ, ఎనుగురు సభ్యులు మించకుండా రాష్ట్రానికి ఒక ప్రణాళికాసంఘాన్ని ఏర్పాటు చేయవలసింది సూచించారు. రాష్ట్ర అవసరాలను మదింపు చేయడానికి, రాష్ట్ర ప్రణాళికను రూపొందించడానికి ఈ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారపక్షాలు విభిన్నమైనవి కావడంవల్ల ఈ సంఘం ఏర్పాటు అవసరమన్నారు.

కుటుంబ నియంత్రణ నిధుల పెంపుదల

4వ ప్రణాళికలో 95 కోట్ల నుండి 280 కోటుకు

న్యూఢిల్లీ, జూలై 20— జాతీయ కుటుంబ నియంత్రణ అమలుపరచడం అత్యవసర బృహత్ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు కేటాయించిన 95 కోట్ల మొత్తాలను మరిన్ని 280 కోట్లకు పెంచడమైనది. 1966—67 సంవత్సరాలకు మధ్యలో నిర్బంధ కార్యక్రమాలు ప్రారంభించారు.

ఆరోగ్యమంత్రి డా. సుశీలా నయ్యర్ ఇచ్చిన సమాధానాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు కేటాయించిన 95 కోట్ల మొత్తాలను మరిన్ని 280 కోట్లకు పెంచడమైనదని, 1966—67 సంవత్సరాలకు మధ్యలో నిర్బంధ కార్యక్రమాలు ప్రారంభించారని పార్లమెంటుకు తెలిపారు.

పార్లమెంటు ఉభయసభలలో ఆరోగ్యశాఖ పద్దులపై చర్చ జరిగినప్పుడు ఆమె ఈ విధంగా తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 41 నుండి 25 లక్షలమంది స్త్రీలకు శస్త్రచికిత్సలు అందించేదుకు ఏర్పాటు చేయబడినవి.

దగ్గు, జలుబు మిమ్మల్ని నీర్వీర్యపరుస్తాయి...

వాటర్‌బరీస్ కాంపౌండ్ పట్టి లేదిక

ఉపశమనముతో సహజ రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది



మరియు మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి

WH

వాట్సన్-పీటర్సన్లాస్. లిమిటెడ్

WH-2253

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 21

Applications are invited for undermentioned posts. Age as on 1.1.67 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23x10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 21st August, 1967 (4th September, 1967 for applicants from abroad). Treasury receipts not acceptable.

Post at S. No. 3 temporary but likely to be made permanent. Posts at S. Nos. 4 and 6 temporary but likely to continue indefinitely.

సుహార్తోపై కుట్ర

అనేమంది సైనికాధికారుల అరెస్టు

జకార్తా, జులై 20 — తమ ప్రభుత్వాన్ని పడగొట్టి, మాజీ అధ్యక్షుడు సుకర్నోను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కుట్ర పన్నినందుకు అనేకమంది సైనిక, పౌర అధికారులను అరెస్టు చేసినట్లు ఇండోనీషియా తాత్కాలిక అధ్యక్షుడు జనరల్ సుహార్తో నేడు యుచ్చట ధృవీకరించారు.

తమను కూల్చదలచిన ఒకవర్గం కుట్ర పన్నుతున్న విషయాన్ని జనరల్ సుహార్తో నేడు వార్తాపత్రికల సంపాదకుల సమావేశంలో ధృవీకరించారు. వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

అరెస్టయిన వారిపై త్వరిత గతిలో చర్యలు తీసుకొంటారని తెలుస్తున్నది.

విదేశీ వర్గాలు కొందరు యీ కుట్రకు బాధ్యులని జకార్తా సైనిక కేంద్ర అధిపతి కర్నల్ కమాల్ నాసరీ నేడు వెల్లడించారు.

—:o:—

కొండాపురం వద్ద రైలుప్రమాదం

ఏడు వాగన్లు పట్టాలు తప్పిన సంఘటన

మద్రాసు, జూలై 20 : నేటి తెల్లవారు జామున దక్షిణ రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో కొండాపురం—పుంగనూరు స్టేషన్ల మధ్య ఒక గూడ్సు రైలుకు చెందిన ఏడు వాగన్లు పట్టాలుతప్పి, నాలుగు కిలోమీటర్ల పొడవున రహదారికి దెబ్బ తగిలింది. రాకపోకలు నిలిచిపోయినవి.

దక్షిణ రైల్వే ప్రజాసంబంధాల అధికారి ఒక ప్రకటనచేస్తూ నిన్న బొంబాయినుంచి బయలుదేరిన బొంబాయి—మద్రాసు మెయిల్ వాడి, కాజీపేట, విజయవాడ, గూడూరుగుండా మళ్లించినట్లు తెలిపారు. మద్రాసు—బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇదేమార్గంగుండా మళ్లించారు. రేపు మధ్యాహ్నానికి పై మార్గంలో రాకపోకలు పునరుద్ధరణ జరగవచ్చునని ఆయన చెప్పారు.

———:o:———

త్రివేంద్రం, జూలై 20: అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు "వియత్నాం దినం" ప్రదర్శన సందర్భంగా పికెటింగ్ జరుపుతున్న 11 మందిని నేడు పోలీసులు తొలగించారు.

ఈనెల 14 న ప్రధానమంత్రి సంజీవయ్య అగ్రస్థావర విమానాశ్రయాలను సందర్శించారు. ఆ సమయంలో రక్షణశాఖ కార్యదర్శి శ్రీ శంకర్, విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్‌లు వున్నారు.

మధ్యప్రదేశ్ ప్రతిపక్షసభ్యులు మూకుమ్మడిగా ఢిల్లీ పయనం

"న్యాయం జరిపించాలని" రాష్ట్రపతికి, ప్రధానికి నాయకురాలు రాజమాత తంతి

భోపాల్, జూలై 21 : రాష్ట్రపతి, ప్రధానమంత్రి, దేశోపాంతమంత్రి, పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకులకు మధ్యప్రదేశ్‌లోని రాజకీయ పరిస్థితిని వివరించి, 'న్యాయం చేయమని' కోరడానికిగాను మధ్యప్రదేశ్ శాసనసభలోని సంయుక్త ప్రతిపక్షానికి చెందిన మొత్తం 155 మంది సభ్యులు నిన్న ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

ప్రతిపక్ష బక్సీసంఘటన తరవున నిన్న సాయంత్రం పైవేరకు ప్రకటన వెలువడింది. బడ్జెట్ సమావేశం తిరిగి ప్రారంభించేంతవరకు 'రాత్రింబవళ్లు' శాసనసభ భవనంలోనే వుండాలని వారంతకుముందు నిర్ణయించుకున్నారు. గాని, ఆ తర్వాత తమ నిర్ణయం మార్చుకొని, ఢిల్లీలో తమ వారన గురించి పత్రికి చేయాలని నిర్ణయించుకున్నారు.

శాసనసభా భవనంలో జరిగిన పత్రికా వేలేరుల సమావేశంలో, ప్రతిపక్ష సంఘటన ఉపనాయకుడు శ్రీ వీరేంద్రకుమార్ పత్రికా ఈ విషయం ప్రకటిస్తూ, మిశ్రా మంత్రివర్గం రాజీనామా చేయాలని, ప్రతిపక్ష సంఘటనకు 'న్యాయం' జరగాలని జూలై 22 న రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత హర్తాల్ జరపాలని నిశ్చయించినట్లు తెలియజేశారు.

ప్రతిపక్ష సంఘటన నాయకురాలు రాజమాత విజయరాజె సింధియా, వివిధ గ్రూపుల నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరై విలేకరుల ప్రశ్నలకు జవాబిచ్చారు.

శ్రీ మిశ్రా ప్రభుత్వం 'విధానసభ విశ్వాసాన్ని కోల్పోయింది', ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ నిబంధనల పరిరక్షణకోసం ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్ష సంఘటనకు అవకాశమివ్వాలనీ, విధానసభను వెంటనే సమావేశపరచాలనీ కోరుతూ, ప్రతిపక్ష సంఘటన నాయకురాలు ప్రధానికి, రాష్ట్రపతికి టెలిగ్రాం పంపారని శ్రీ పత్రికా చెప్పారు. ఈ టెలిగ్రాంలు ప్రతులు పార్లమెంటు సభ్యులకు కూడా పంపబడినవన్నారు.

రాజ్యాంగవిరుద్ధంగా విధానసభను కాలనిర్ణయం లేకుండా వాయిదా వేసినందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారని, అందువల్లనే జూలై 22 న సార్వత్రిక హర్తాలు పిలుపు యివ్వటం జరిగిందని ఆయన చెప్పారు.

నిన్నరాత్రి ప్రతిపక్ష సభ్యులందరూ ప్రత్యేక బస్సులలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

రాష్ట్ర గవర్నర్‌కు ప్రతిపక్షాల వినతిపత్రం

ప్రతిపక్ష సంఘటన నాయకులు నిన్న రాష్ట్ర గవర్నర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్‌నుంచి వేరుపోయినట్లు చెప్పబడుతున్న 36 మంది సభ్యుల సంతకాలు కూడా ఈ వినతిపత్రంమీద వున్నాయి.

ప్రతిపక్ష సంఘటన నాయకురాలు రాజమాత విజయరాజ సింధియా నాయకత్వాన ఈ ప్రతినిధివర్గం రాజభవన్‌వద్దకు వచ్చినప్పుడు అక్కడవున్న ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

జనసంఘం, ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి., వర్మాలకాపాటు, కాంగ్రెసునుంచి వేరుపోయిన వారు కొందరు, కమ్యూనిస్ట్ సభ్యుడు ఒకరు కూడా యీ ప్రతినిధులలో వున్నారు.

శాసనసభ వాయిదాపై వ్యాఖ్యలు, విమర్శలు

మధ్యప్రదేశ్ శాసనసభను కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయడం 'ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధమని' ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. జి. గోరే నిన్న పూనాలో విమర్శించారు.

ప్రతిపక్షాలకు స్పష్టమైన సంఖ్యాబలం వున్నది గనుక ప్రభుత్వాన్ని ఏర్పరచలేనిందిగా శ్రీ మిశ్రా వారిని కోరివుండవచ్చునని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించడానికిగాని, మధ్యంతర ఎన్నికలు జరపడానికిగాని ప్రతిపాదించేముందు "అత్యంత రాజనీతిజ్ఞతతో స్వతంత్ర ఆలోచన, ఆచరణలతో" వ్యవహరించవలసిందని, పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. సి. దేశాయ్ నిన్న రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు విజ్ఞప్తి చేశారు.

సభలో సంఖ్యాబలంగల ప్రతిపక్షంగాని, వర్గంగాని ఉన్నంత కాలం, 'వోడిపోయిన ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేసినంతమాత్రాన శాసన సభను రద్దుచేసే అధికారం గవర్నర్‌కు లేదని, ఆయన రాష్ట్రపతికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీలో గలభా

మధ్యప్రదేశ్ శాసనసభను కాలనిర్ణయం లేకుండా వాయిదా వెయ్యడంపై అయిదుగురు ప్రతిపక్ష సభ్యుల సంతకాలతో వున్న వాయిదా తీర్మానాన్ని జనసంఘ సభ్యుడు శ్రీ సతీష్‌చంద్ర అగర్వాల్ ఆకస్మికంగా చదవటం ప్రారంభించటంతో నిన్న రాజస్థాన్ శాసనసభలో గందరగోళం చెలరేగింది.

మరొక శాసనసభలోని సంఘటనపై ఈ శాసనసభలో చర్చజరిగే వీలులేదని రెవిన్యూ మంత్రి అనగా వేడిగా వాదోపవాదాలు జరిగాయి.

సభలో ప్రశాంతత నెలకొల్పటానికి సభాధ్యక్షస్థానంలో వున్న ఉపసభాపతి చేసిన ప్రయత్నం కొంతసేపు సఫలం కాలేదు. 'మరొక రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే తాము చూటదాకా ఆగజాలమని' ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులమధ్య ఉద్రిక్తంగా వాదోపవాదాలు జరుగుతూండగా సభాపతి సభలోకి వచ్చి సభలో ప్రశాంతత నెలకొల్పి, సభాకార్యక్రమం నిర్వహించడానికి తోడ్పడవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

వాయిదా తీర్మానంపై తమ రూలింగ్ రేపు యిస్తానని సభ్యులు అంతవరకూ ఆగాలని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ నిర్ణయం నిన్న చేటుగా వున్నదని, ప్రజాస్వామ్య మూలాలను చావుదెబ్బతీస్తున్నదనీ వాయిదా తీర్మానం—పేర్కొన్నది.

ప్రధానితో కామరాజ్ చర్చలు

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని మధ్యప్రదేశ్ పరిణామాలపై గంటసేపు చర్చించారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా టెలిఫోన్‌లో శ్రీ కామరాజ్‌తో మాట్లాడారు.

'పరిస్థితిలో మార్పేమీ లేదని' మాత్రమే మిశ్రా తనతో చెప్పారని, శాసనసభను వాయిదా వేసినట్లు పత్రికా విలేకరులు ద్వారా చెప్పారని శ్రీ కామరాజ్ విలేకరుల ప్రశ్నలకు జవాబుగా తెలిపారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి కార్యక్రమం

రు 36 లక్షలకు రాష్ట్ర శాసనసభలో మంత్రిచే పద్దుల ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20 : 1967—68వ సంవత్సరానికి మత్స్య పరిశ్రమ కింద పంజూరు చేయబడింది 8606000 రూపాయల పద్దును శాసన సభలో మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ లోట రామస్వామి నేడు ప్రవేశపెట్టారు.

మామూలుగా ఆలోచనకి అవసరమైన ప్రతిపాదన ఆమోదం గృహీతమైన మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని సాధారణంగా అంగీకరించినదేనని మంత్రి చెప్పారు. సముద్రం చేపలు నదీ జలాలలోను జలాశయాలలోను ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా లభిస్తాయి. ఎక్కువ తీర ప్రాంతం ఉంది. మంచి నదులున్నాయి. అనేకమైన చెరువులు రిజర్వాయర్లు కూడా ఉన్నాయి.

ఏట నుంచి చేపలు విరివిగా లభిస్తాయి.

చతుర్థ ప్రణాళికలో తాత్కాలికంగా 225 లక్షలు కేటాయించారు. అందులో మొదటి సంవత్సరానికి 48.03 లక్షలు కేటాయించడం జరిగింది. పెరుగుదృష్ట్యా ఈ మొత్తాన్ని 45.82 లక్షలకు తగ్గించడం జరిగింది.

తృతీయ ప్రణాళికలో పూర్తి కాకుండా ఉన్న పథకాలు ప్రత్యేక అభివృద్ధి పథకాలు రాక కొద్ది కొత్త పథకాలు ఉత్తర ప్రణాళికలో చేబూనారు. 44.25 లక్షల వ్యయం అయింది.45.82లక్షలకుకేటాయింపుకఉంది

1967—68 సంవత్సరానికి వార్షిక ప్రణాళికలో 55.02 లక్షలు ప్రభుత్వం కేటాయించింది.

పెట్టిన పథకాలకు కేటాయించిన నాలుగు లక్షల మొత్తం కూడా ఇందులో చేరి ఉంది. తృతీయ ప్రణాళికలో పూర్తి చేయకుండా వదిలిన కార్యక్రమాలకు ప్రత్యేక కార్యక్రమాలకు 9.72 లక్షల ఖర్చు పెట్టవలసి వస్తుంది. చతుర్థ ప్రణాళికకు సంబంధించిన పథకాలకు41.31 లక్షల వ్యయం పరుస్తారు

మత్స్య శాఖలో అవినీతి

శ్రీ నాగిరెడ్డి నిశి విమర్శ

వ్యవసాయశాఖ అధికారులుగాని, పరిశోధకులుగాని, సాంకేతిక నిపుణులుగాని గ్రామాలలో రైతులవద్దకు వారికి సరియైన మార్గాన్ని చూపించలేకపోతున్నారని నేడు రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు వ్యవసాయశాఖయొక్క ఈ లోపాలను పరిపాలనపట్ల తమ తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వెలిబుచ్చారు

వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల పద్దులపై నేడు మొదటి రోజు చర్చలో పాల్గొంటూ వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం కాగితాలపై తెల్కించుచూపిస్తున్నదేగాని అసలు ఆహారోత్పత్తి అధికం చేయడానికి కీలకపాత్ర వహించవలసిన వ్యవసాయం మాత్రం శ్రద్ధగా చురుకుగా సమర్థవంతంగా పని చేసేట్లు చూడడం లేదన్న అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

నేటిచర్చలో ప్రభుత్వ మత్స్యశాఖ అవినీతి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అరిమెల నాగిరెడ్డి ఆరోపించి నిశి విమర్శకు గురయింది. ఈ శాఖలో అవినీతి, అలసత్వం, అసమర్థత, హద్దులు మీరినవనే దోరణిలో శ్రీ నాగిరెడ్డి ప్రసంగించారు. తీవ్రమైన ఆరోపణలు ఒక్కొక్క అధికారిపై వస్తున్నప్పుడు వారిపై విచారణ కూడా జరుపకుండా ప్రమోషన్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నట్లు ఆయన కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. ఈ శాఖ నాశనమై పోతున్నది. శాఖలో జరుగుతున్న వ్యవహారాలన్నీ చాలా అనుమానాలకు దారితీస్తున్నాయి అని చెబుతూ ప్రభుత్వం తక్షణమే అధికారి, అనధికారులలో కూడిన ఒక విచారణ సంఘాన్ని నియమించి విచారణ జరిపించాలని శ్రీ నాగిరెడ్డి గట్టిగా వాదించారు.

ప్రతిదానిని జాతీయం చేయాలనటం తగదు

—ఎస్. కె. పాటిల్ హెచ్చరిక

బొంబాయి జులై 20— దేశ సమస్యలు ఎక్కువగానికి మార్గంగా ఉత్పత్తి సంస్థలను జాతీయం చేయాలన్న నినాదాన్ని రైతులు మాజీ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు నిరసించారు.

జాతీయం చేయటంవలన ఉత్పత్తి పెరిగితే, జాతీయం చేయటంలో ఆదాయం హెచ్చితే తప్పకుండా జాతీయం చేసే విధానాన్ని అమలుచేయవలసిందే అని భారత పరిపాలనాధికారుల సంఘం వార్షిక సర్వ సభ్యసమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

దేశం అభివృద్ధి చేసే దిశలోనున్నది. జీవితాలు మెరుగుపడు జాతీయం చేయటంకాక, చిన్న చిన్నసంస్థలను నిలిపి వేసి వాటిని ప్రోత్సాహించాలంగా చేసివుంటే బాగుండేది అని శ్రీ పాటిల్ అన్నారు. ఆ విధంగా చేసినట్లయితే వాటిలోని పోటీ పెరిగి సమర్థత పెరుగేది. పోటీవుండి ప్రయోజనాలు లాభాలు అనేవుండివుంటే, మనదేశం పున్న 8 కోట్ల జీవితకాలం వ్యాపారాని! బదులుగా 20000 కోట్ల రూపాయల వ్యాపారం వుండేది. ప్రయివేట్ బీమాసంస్థలు లాభాలు సంపాదించాలనే తపనతోనే వారు అని కూడ మాజీ మంత్రి పేర్కొన్నారు.

తాము కూడ ఒక్కసారి జీవితబీమాసంస్థ ఏర్పాటుచేసినదేనని అంతకాన్నిఆయన వెల్లడిస్తూ ఎంతకష్టపడినదీ ఎక్కువగా లాభాలు సంపాదించవచ్చునని తాము వ్యక్తిగత అనుభవంలో చెబుతున్నామని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రయివేటు రంగం, ప్రభుత్వ రంగం పరస్పరం పోటీపడుకొంటూ జాతీయ ఆస్తులపెరి రూపొందాలిగాని, నష్టకారిగా తయారు కారాదు అని శ్రీ పాటిల్ ప్రకటించారు.

దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించి లోపిస్థితిలో వున్నదని శ్రీ పాటిల్ చెబుతూ ఒక బొంబాయిలోనే 20 వేల మంది కార్మికులకు పనులు లేకుండా పోయ్యారని అన్నారు.

ఈ సమస్యను సత్వరం పరిష్కరించాలి. దీనిని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదే అని కూడా శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

రూపాయి మారకం విలువ తగ్గించి తరువాత తీసుకొనబడిన చర్యలగురించి ప్రభుత్వం ఆయన అన్నారు.

వేతనాల సంభవ ప్రతిపాదన

రైల్వే సిబ్బంది సభలో తీవ్ర విమర్శ

విజయవాడ, జూలై 21 : దక్షిణ, మధ్య రైల్వే మజ్దూరు యూనియన్ అధ్యర్యాన ఈ నెల 17 వ తేదీన ఇక్కడి రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో బహిరంగసభ జరిగింది. సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి సభకు అధ్యక్షత వహించారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. గిరి మాట్లాడుతూ భారత్‌వంటి దేశంలో వేతనాలను స్థంభింపజేయడంవల్ల ఉద్యోగులపై తీవ్ర పరిణామాలు వుండగలవని హెచ్చరించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి. కె. చైతన్య సంయుక్త సంప్రతింపుల జాతీయ మండలి సమావేశం విశేషాలను వివరించారు.

డివిజన్ కార్యదర్శి శ్రీ టి. కె. అనంత నారాయణ గజేంద్ర గడ్కర్ కమిషన్ సిఫార్సులను ఖండించారు.

శ్రీ ఎస్. కె. విప్పట్, శ్రీ శ్రీరాములు, శ్రీ ఆర్. హనుమంతరావు ప్రసంగించారు. శ్రీ ఆర్. ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

నాసర్‌తో చాగ్లా చర్చలు

కైరో, జూలై 21 : భారత విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ చర్చలు జరిపినట్లు మధ్య ఆసియా వార్తా సంస్థ పేర్కొన్నది.

అంతకుముందు శ్రీ చాగ్లా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు ఇద్దరు ఉపాధ్యక్షులు హుస్సేన్‌బాసే ఆయన మంత్రులతోకూడా చర్చించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నుండి ఒక సందేశాన్ని అధ్యక్షుడు నాసర్‌కు శ్రీ చాగ్లా అందజేసినట్లు తెలుస్తున్నది.

నిన్న కైరో చేరిన శ్రీ చాగ్లా నేడు అధ్యక్షుడుతో టెలిఫోన్‌పై బెల్‌గ్రేడ్ బయలు దేరుతున్నారు.

మా తండ్రిగారైన కవిరత్న, జ్యోతులు, సిద్ధాంతియగు శ్రీ వడ్లపల్లి రామచంద్రయ్యగారు 16—7—67 నాడు స్వర్గస్తులైరి. పెద్ద కర్మ 26—7—67: తేదీన కొత్తపేట గ్రామములో జరుగుతుంది. ఆరుసదుపుసు కాన తెలియజేయడమైనది. ఇట్లు, వడ్లపల్లి మురళీకృష్ణరావు, వడ్లపల్లి రెడ్డియ్య దొరలు.

తేది 27—7—67 సాయంత్రం గం. 3 లకు సంతాప సభ, సమాధి కార్యక్రమం, తులసి మొక్క నాటుట.

కొత్తగా మార్పుచేయబడిన టెలిగ్రాఫ్ రేట్లు

(1967 జూలై 20 నుండి అమలులకు వచ్చును)

టెలిగ్రాఫ్ సర్వీసులను వినియోగించుటలో ఖర్చులు అధికమైనందున ఈక్రింది విధముగా రేట్లు కొద్దిగా మార్పుచేయవలసివచ్చినది.

మార్పు చేయబడిన కొత్త రేట్లు :

ఇండియాలో (ప్రైవేట్ టెలిగ్రాములు మినహా) టెలిగ్రాములు :

కనీసపు పదములు యిప్పుడు 10 పదములకు బదులు 8 పదములుగా లెక్కించబడును కాని, కనీసపు ఛార్జీలలో మాత్రము మార్పులు లేవు. అవి యిదివరకటివలెనే వుండగలవు.

సాధారణము : రు. 1/- ఎక్స్‌ప్రెస్ : రు. 2/-

అభినందన టెలిగ్రాములు : 8 పదములకు కనీసపు ఛార్జీ—సాధారణ టెలిగ్రాములకు రోగడ 75 పైసలుగా వున్నది. యిప్పుడు 80 పైసలుగాను, ఎక్స్‌ప్రెస్‌అభినందన టెలిగ్రాములకు లోగడరు. 1—50 గావున్నది. యిప్పుడురు.1—60గాను మార్పుచేయబడినది

అదనపుపదములు : అదనపు పదములకు ఛార్జీచేయు రేట్లలో మాత్రము మార్పులు లేవు. ప్రతి అదనపుపదమునకు సాధారణటెలిగ్రాము అయినయెడల 10 పైసలున్నూ, ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాము అయినయెడల 20 పైసలున్నూ ఛార్జీ చేయబడును.

టెలిప్రింటర్సు : సాలుకు రెంటు రు. 1500/—

టెలిక్సు : సాలుకు రెంటు : 5 కె. ఎం. టెలిక్సు ఎక్సుచేంజీలకు రు.1500/— అంతకుపైన ప్రతి కే.ఎం.నకు (మార్పులేదు. రు.75) పిలుపులఛార్జీలలోమార్పులేదు

భారత తంతి & తపాలా శాఖ

davp 67/120

పశ్చిమాసియాపై రాజీ తీర్మానానికి అవకాశాలు

సమితి వర్గాల వెల్లడి: రష్యా, అమెరికాల కృషి కొనసాగింపు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), జూలై 21 :

పశ్చిమాసియాలో సమితి ప్రధాన కార్యదర్శిని నియమించడంతోపాటు, మరికొన్ని అంశాలపై రాజీ తీర్మానం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నవని, అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గ్, సోవియెట్ ప్రతినిధి గ్రోమికోల చర్చలద్వారా వెల్లడైనట్లు పి. టి. ఐ. విలేఖరి సి. రాఘవన్ వ్రాస్తున్నాడు.

విన్న సమితి సర్వప్రతినిధి సమావేశంలో చర్చలు జరిగిన తర్వాత ఫిన్లాండు అభ్యర్థనపై మరి 24 గంటలపాటు వాయిదా వేయబడింది.

రాజీ తీర్మానంపై అంతరంగిక చర్చలకు తుది అవకాశమివ్వడానికి వీలుగా సర్వప్రతినిధి సభ అధ్యక్షుడు పట్వారు సమావేశాన్ని వాయిదా వేశారు.

ఏది ఏమైనా ఇజ్రేల్ సేనలు ఉపసంహరించబడకుండా, సమితి ప్రధాన కార్యదర్శి ప్రతినిధిని పశ్చిమాసియాలో నియమించడానికి కాని, మరే ఇతర ప్రతిపాదనలనుగాని అరబ్బులు అంగీకరించే అవకాశం లేదని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

సర్వప్రతినిధిసభలో ప్రతిష్టంభన అంతం కాదని, అందువల్ల సమావేశాన్ని ముగించి, పశ్చిమాసియా సమస్యను మళ్ళీ భద్రతా మండలికి తీసుకుపోవడం భాయమని దవుత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కాని నిన్న ఉదయం గోల్డుబర్గ్, గ్రోమికోలు కలుసుకున్నతర్వాత రాజీ తీర్మానానికి అవకాశాలు కొద్దిగా మెరుగుపడినవని తెలియవచ్చింది.

ఇజ్రేలుపట్ల అరబ్బుల శత్రుత్వ వైఖరి తొలగిపోవడం, ఇజ్రేల్ సైన్యాలు ఉపసంహరించబడటం - ఈ రెండు ప్రధానాంశాలుగల లాటిన్ అమెరికా తీర్మానంలో పై రెండు అంశాలు ఒకదానితో మరొకటి పోటీ పడకుండా సర్దుబాటు చేసే రాజీ తీర్మానం పాటించడానికి రష్యా, అమెరికాలు ప్రయత్నిస్తున్నవని పాశ్చాత్య వర్గాలవారు తెలియజేశారు.

అన్నిపక్షాలవారికి ఆమోదయోగ్యంగావుండే రాజీ తీర్మానంకోసం ప్రయత్నాలు జరుగుతున్నవని ఫిన్లాండ్ ప్రతినిధి పేర్కొన్నారు. కాని ఆ ప్రతిపాదనలేవో ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు.

సూయజ్ మండలంలో పరిశీలన బృందం

సూయజ్ మండలంలో పర్యవేక్షణకులరు గురు చొప్పున పరిశీలకులను పంపగలమని ఫిన్లాండ్, స్వీడన్, బెల్జియం, ఫ్రాన్సులు తెలిపినట్లు సమితి సెక్రటేరియట్ నిన్న శుక్రవారం ప్రకటించింది.

సూయజ్ కాల్వకు రెండువైపుల ఇరు పక్షాలవారు అడ్డుపడ సేనలను సమీకరిస్తున్నట్లు తమకు ఎట్టి వర్తమానం రాలేదని పై ప్రకటనలో తెలియజేశారు.

———:o:———

ప్రేమ్‌చంద్ 'నిర్మల' ఉజ్బెక్ అనువాదం

30 వేల ప్రతుల ప్రచురణ : టాస్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 20 : సుప్రసిద్ధ హిందీ నవల రచయిత ప్రేమ్‌చంద్ వ్రాసిన 'నిర్మల' నవల ఉజ్బెకు భాషలో సుమారు 30 వేల ప్రతులు ప్రచురింపబడిందని, టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

కోటి పది లక్షల జనాభాగల ఉజ్బెకిస్తాన్‌లో భారతీయ గ్రంథాలకు, చలనచిత్రాలకువెంతో ప్రాచుర్యం ఉన్నది.

ఖ్వాజా అహమ్మద్ అబ్బాస్ వ్రాసిన 'సన్ ఆఫ్ ఇండియా' కిషన్ చందర్, రాజేందర్ సింగ్‌బేడీల కథా సంపుటాలు యీ వరకే ఉజ్బెకులోని ప్రచురణకర్తలచే ప్రచురితమైనాయి.

గత మూడు సంవత్సరాల కాలంలో ఉజ్బెకిస్తాన్‌లో భారతీయ గ్రంథాల ప్రతులు 3 లక్షలు అచ్చయినాయి.

రాజస్థాన్ అసెంబ్లీలోగలభా

మధ్యప్రదేశ్ శాసనసభను కాలనిర్ణయం లేకుండా వాయిదా వెయ్యడంపై అయిదుగురు ప్రతిపక్ష సభ్యుల సంతకాలతో వున్న వాయిదా తీర్మానాన్ని జనసంఘ సభ్యుడు శ్రీ సతీష్‌చంద్ర అగర్వాల్ ఆకస్మికంగా చదవటం ప్రారంభించటంతో నిన్న రాజస్థాన్ శాసనసభలో గందరగోళం చెలరేగింది.

మరొక శాసనసభలోని సంఘటనపై ఈ శాసనసభలో చర్చజరిగే వీలులేదని రెవిన్యూ మంత్రి అనగా వేడిగా వాదోపవాదాలు జరిగాయి.

సభలో ప్రశాంతత నెలకొల్పటానికి సభాధ్యక్షస్థానంలో వున్న ఉపసభాపతి చేసిన ప్రయత్నం కొంతసేపు సఫలం కాలేదు. 'మరొక రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే తాము చూటదాకా ఆగజాలమని' ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులమధ్య ఉద్రిక్తంగా వాదోపవాదాలు జరుగుతూండగా సభాపతి సభలోకి వచ్చి సభలో ప్రశాంతత నెలకొల్పి, సభాకార్యక్రమం నిర్వహించడానికి తోడ్పడవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

వాయిదా తీర్మానంపై తమ రూలింగ్ రేపు యిస్తానని సభ్యులు అంతవరకూ ఆగాలని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ నిర్ణయం నిన్న చేటుగా వున్నదని, ప్రజాస్వామ్య మూలాలను చావుదెబ్బతీస్తున్నదనీ వాయిదా తీర్మానం—పేర్కొన్నది.

Printed and Published for Nagesware Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667 5226.

For Trade Enquiries:
BUHARI SONS PRIVATE LTD.,
241 N.S.C. Bose Road
MADRAS-1 Phone: 37451